# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 18 డిసెంబర్ 2023


## పల్లెల్లో పడకేసిన పారిశుద్ధ్యం



చిట్వేలి, డిసెంబరు 17 ప్రభాతవార్త

తుఫాను ప్రభావంతో మండల వ్యాప్తంగా చెరువులు నిండడం తద్వారా వర్షపునీరు నిలవడం దోమల ఉధృతి పెరగడం వెంట వెంటనే జరిగాయి. కొన్ని గ్రామాల్లో మినహా మండల వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు చేపట్టడం లోనూ, దోమల ఉధృతి తగ్గించడం లోనూ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపడం లేదన్న విమర్శలు వెలువెత్తు తున్నాయి. ఎక్కడ చూసినా దోమలు, అపరి శుభ్రతలు తప్ప పరిశుభ్రత కనిపించలేదన్న మాటలు వినబడుతున్నాయి. దోమల నివారణకై బ్లీచింగ్ చల్లడం, యాంటీ లార్వా స్ప్రే మందులను పిచికారి చేయడం, నిరోధక ఆయిల్ బాల్స్, ఫాగింగ్ మిషన్‌తో పొగను విడిచిపెట్టడం తదితర మార్గాలు ఉన్న ప్పటికీ ఏ ఒక్కటి చేపట్టకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటన్నింటినీ పర్యవేక్షించాల్సిన మండల అభివృద్ధి అధికారులు కార్యాలయాలకే పరిమితం కావడం ప్రజా ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమే అన్న వాదనలు వినపడు తున్నాయి. అధికారులు వెంటనే స్పందించి ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేయాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస పూజలు

### కొలిమివీధిలో నగర సంకీర్తన

రాజంపేట అర్బన్, డిసెంబరు 17 ప్రభాతవార్త



విష్ణుమూర్తికి ప్రీతిపాత్రమైన ధనుర్మాసంలో ఆదివారం ప్రారంభమైంది. రాజం పేట పట్టణం కొలిమివీధిలోని కోదండరామాలయంలో తెల్లవారు జామునే ధనుర్మాస పూజలను నిర్వహించారు. సీతారామ లక్ష్మణ మూలవరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు, సంకీర్తనాచార్యులు, యువకులు సూర్యోదయానికి ముందే వీధులవెంట సంకీర్తనలు ఆలపించారు. ప్రతి ధనుర్మాసం అంతా కొలిమివీధిలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని విధిగా నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. తెల్లవారు జామున ప్రజలకు ధనుర్మాస విశిష్టతను వివరించేందుకు ప్రతి ఇంటిముందు ఆలపిస్తామన్నారు. భక్తిభావాన్ని పెంపొందించేందుకు ధనుర్మాస పూజలు దోహదపడ తాయన్నారు. ప్రజలు ధనుర్మాస సంకీర్తనలో పాల్గొనాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

### కాయ్ రాజా కాయ్...

# నా పిటిషన్ అంటే అందరికీ దడే...

- ఇక్కడ పనిచేసే ప్రతి గుత్తేదారు గుట్టుగా వాటా ఇవ్వాల్సిందే
- కాదంటే రచ్చ లేపుతా బిల్లులు ఆపుతా
- ఇది మంగంపేటలో ఓ బుడా నాయకుని బుడ్డ బెదిరింపులు




రాజంపేట,డిసెంబర్ 17 ప్రభాతవార్త



**ఎంతో కాలంగా గుట్టుగా సాగుతున్న బుడనాయకుని బుడ్డ బెదిరింపులు గుట్టు రట్టు అయినట్లు సమాచారం. పునరావాస గ్రామంలో కాంట్రాక్టు పనులు చేస్తున్న గుత్తేద్దారులను బెదిరించడంతో,వారు ఈ వ్యవహారంను ఎదిరించి బయట పెట్టినట్టు తెలిసింది. వివరాల్లోకెళ్తే.**

బడా కాంట్రాక్టర్లను బెదిరించి ఒక బుడా నాయకుడు వ్యవహారం ప్రపం చానికే పేరుగాంచిన మంగంపేట పంచాయితీలో వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. ఈ బుడా నాయకుడు ఎవరో కాదు అదే పంచాయతీకి చెందిన వ్యక్తి అన్నట్లు తెలుస్తుంది.ఈ వ్యక్తి మంగంపేట ప్రాంతంలో కాంట్రాక్టు పనులు చేసే చిన్న కాంట్రాక్టులు మొదలుకొని పెద్దపెద్ద వందల కోట్లు కాంట్రాక్టు చేసే గుత్తేదారుల వరకు బెదిరించి నయానో భయానోబెదిరించి అంతో,ఇంతో లాక్కొని పబ్బం గడుపుకుంటూ పల్లెల్లో తాను నాయకుడేనని నాకు అధినాయకుల నుంచి అండ దండలు ఉండాయంటూ అక్కడ ఉండే ప్రజలను మైమరిపించి మోసగించి గుట్టుగా పనులు చేసే గుత్తేదారుల నుంచి వసూలు చేసుకుని కాయ్ రాజా కాయ్ అంటూ తిరుగుతున్న ఈ బుడ్డ బెదిరింపుల బుడా నాయకుని గుట్టును ప్రస్తుతం పునరావాస ఐదులో పనిచేస్తున్న గుత్తేదారులతో గుట్టు రట్టు అయినట్టు తెలిసింది. ఈ ప్రాంతంలో సుమారు 100 కోట్లతో అభివృద్ధి పనులు జరిగేందుకు ప్రభుత్వ శాఖల అధికారులు బాగా పనులు చేసేపేరున్న గుత్తే దారులకుపనులు అప్పగించి నట్లు తెలిసింది. మన ప్రాంతంలో పనులు మన ప్రాంతం వారికి దక్కలేదని, పొరుగూరికి చెందిన వారు పనులు చేస్తే ఇక్కడ మన పలుకుబడి దిగజారి పోతుందని అయినా ఈ పనులన్నీ మన ద్వారా జరిడినట్టే నటిస్తూ ఈ పనులకు సంబంధించిన మాకు కొంత వాటా ఇవ్వాలని మీ దృష్టిలో అధికిరులు ఎంతో ఈ ప్రాంతంలో తాను అంతేనని ఆ బుడా నాయకుడు పనులు చేసే కాంట్రాక్టును కమిషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. అయితే వారు కూడా చూస్తాం,పెడతాం రేపో మాపో అంటూ కాలయాపన చేసినట్టు సమాచారం. దీంతో ఒకటికి నాలుగు దఫాలుగా వారి చుట్టూ తిరిగి విసిగి,వేసారి పోయిన బుడా నాయకుడు బుడ్డ బెదిరింపులకు తెర లేపినట్టు తెలిసింది. ఈ ప్రాంతంలో నా పేరే పిటిషన్‌ల వివాధి. నా పిటిషన్ అంటే అందరికీ ధడే. మంగంపేట పంచాయతీలో మా పంచాయతీ వారు తప్ప ఇతర ప్రాంతాల నుంచి ఏ గుత్తే ధార టెండర్లు దక్కించుకుని వచ్చి పనులు చేసినా అది చిన్నది కానీ పెద్ద పని కానీ గుట్టు చప్పుడు కాకుండా గుత్తెదారు తనకు వాటా రూపంలో కమీషన్లు ఇవ్వడం ఆనవాయతీ. ఇది తనకు నాకు మధ్య ఉంటుంది కానీ ముడో వ్యక్తికి ఇంతవరకు తెలీదు.నేను చూసేందుకు పిల్లోడిలా కనబడిన, నాకున్న పలుకుబడి,నాకున్న గ్యాంగే వేరు, ఈ వ్యవహారం ఈ రోజుది కాదు ఇది కొన్నేళ్ళుగా గుట్టు చూపకుండా జరిగిపోతుంది.ఇప్పుడు సుమారు 100 కోట్ల పనులు మా పంచాయితీలో,మా పునరావాస కాలనీలో నాసిరకంగా చేస్తూ నాకిచ్చే కమిషన్ల దగ్గర రాద్ధాంతం చేస్తున్నారు. నా గురించి బాగా తెలిసినట్లు లేదు ఇది బాగోలేదు.అడిగింది ఇవ్వకపోతే రచ్చ లెపుతా, పిటిషన్లు పెట్టీ బిల్లులు రాకుండా ఆపుతానని కాంట్రాక్ట్ పనులుచేసే వారిని బెదిరించి నట్లు తెలుస్తుంది.ఐతే కాంట్రాక్టర్ ఈ ఏరియా వారే కావడం దానికి తోడు బుడ్డ బెదిరింపులు బెదిరించే బుడా నాయకుడు ఎంతో కాలంగా వారి కళ్ల ఎదుటే తిరగడం, చెంచాగిరి పనులు చేయడం ఇతని పరిస్థితులు కాంట్రాక్టర్ కి తెలియడం తో అతని కాలి గోటికి కూడా లెక్క లేకుండా మాట్లాడినట్లు తెలిసింది. దొంగతనం వ్యభిచారం ఎంతో కాలం దాగదని ఎప్పుడైనా ఇల్లెక్కి కూత వేస్తుంది అనే చందంగా ఈ బుడా నాయకుని మోసపూరితమైన వ్యవహారం బయట పడినట్లు తెలుస్తోంది. దీన్ని కప్పి పుచ్చు కుని బయట పడేందుకు గ్రామంలో అన్ని విధాల గౌరవ ప్రధంగా ఉండే కొంత మంది బడా నాయకుల పేర్లు బయటపెట్టి వారి పరువు తీసేందుకు కూడా బుడ నాయకుడు కాంట్రాక్టుల వద్దవారు పంపితే వచ్చానని బయటపెట్టే ప్రయత్నం చేసినట్లు కూడా బయట ఆరోపణలు వచ్చినట్లు తెలుస్తుంది.

# బిజెపి అధిష్టానం దృష్టికి పోతుగుంట..!

- అయిదేళ్లుగా ప్రజా సమస్యలపై గళం
- ప్రజల్లోకి బిజెపి కార్యక్రమాలకై రాజీలేని పోరాటం
- మరోప్రక్క లక్షలాది రూపాయలతో సొంతంగా సామాజిక సేవా కార్యక్రమాలు

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త



రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి అండగా నిలుస్తున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడు ఆ పార్టీ అధిష్ఠానం దృష్టిలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంటున్నారు. ఇటీవల జరిగిన తెలంగాణా అసెంబ్లీ ఎన్నికల్లో సైతం పోతుగుంట రమేష్‌నాయుడుకు మలక్‌పేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బాధ్యతలను ఆ పార్టీ అధిష్ఠానం అప్పగించింది. తనకు అప్పగించిన మలక్‌పేట నియోజకవర్గ బాధ్యతలను నెల రోజుల పాటు మలక్‌పేట నియోజకవర్గంలోనే మకాం వేసి సక్రమంగా నిర్వర్తించి పార్టీ నేతలను. కార్యకర్తల ను సమన్వయపరచడంతో ఎన్నికల్లో జయాపజయాలతో పని లేకుండా పోతుగుంట పార్టీ అధిష్ఠానం దృష్టిలో పడి మరింత పరపతిని పెంచుకున్నారు. సహజంగానే శాంతి కాముకుడిగా, వివాదారహితుడిగా, పార్టీలతో పనిలేకుండా సఖ్యతగా వివిధ వర్గాల ప్రజలతో సత్ సంబంధాలు కలిగి ఉండడం వల్ల రానున్న ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేసే పక్షంలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి మరోమారు పోతుగుంట రమేష్‌నాయుడు ఎన్నికల బరిలోకి ఆ పార్టీ అధిష్ఠానం దింప నుందన్న సంకేతాలు ఆ పార్టీ వర్గాల నుంది వెలువడుతున్నాయి. ఇకపోతే 2019 అసెంబ్లీ ఎన్నికల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసిన పోతుగుంట రమేష్‌నాయుడు ఈ అయిదేళ్ల పాటు ప్రజా సమస్యలపై గళం విప్పుతూనే వస్తున్నారు. నియోజకవర్గ సమస్యలపై క్షేత్రస్థాయికి వెళ్ళి మరీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. మరోప్రక్క పార్టీ కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్ళడం వల్ల పార్టీలో ప్రత్యేక గుర్తింపు లభించేందుకు దోహద పడేలా చేసింది. అంతేకాకుండా తన సొంత విజన్ అనే స్వచ్ఛంధ సంస్థ ద్వారా విద్య, వైద్య పరంగా సామాజిక సేవా కార్యక్రమాలను లక్షలాది రూపాయల సొం త ఖర్చుతో నిర్వర్తించడం కూడా ప్రజల్లో సైతం పోతుగుంట రమేష్ నాయుడుకు ప్రత్యేక గుర్తింపు వచ్చేందుకు కారణమైంది. ప్రధాన పక్షాలైన అధికార వైసిపి, విపక్ష తెలుగుదేశం పార్టీలతో పోలిస్తే కార్యకర్తల బలం పెద్దగా లేకపోయినా ఉన్న అంకితభావం కలిగిన పార్టీ నేతలు, కార్యకర్తల సహకారంతో వారిని సమ న్వయ పరచుకుంటూ ముందుకు సాగినందునే పార్టీ అధిష్టానం దృష్టిలో పోతుగుంట పడేందుకు కారణ మైందని తెలుస్తోంది. త్వరలో జరగ నున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పోటీచేసే విషయంలో ఇంకా పొత్తులకు సంబంధించి ఒక క్లారిటీ లేదు. అయి నప్పటికి పార్టీ అధిష్ఠానం తీసుకునే ఎలాంటి నిర్ణయా నికైనా కట్టుబడి ఉండాలన్న ఆలోచనను పోతుగుంట పార్టీ అంతర్గత సమావేశాల్లో వ్యక్త పరు స్తూవస్తు న్నారు. రాష్ట్రంలో అధికారం లేక పోయినా కేంద్రంలో అధికారం బిజెపికి లభిస్తే పోతుగుంటకు కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రత్యేక స్థానం దక్కే అవకాశాలే మెండుగా ఉన్నా యి. కాగా రానున్న రోజుల్లో కూడా రాజ కీయాలతో సంబంధం లేకుండా పార్టీకి అండగా ఉండడంతో పాటు కార్యకర్తలకు చేరువగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు కూడా కొనసాగించాలన్న ఆలోచనతో పోతుగుంట రమేష్ నాయుడు ముందుకెళుతున్నారు. మరి బిజెపి అధిష్ఠానం పోతు గుంట లాంటి అంకితభావం కలిగిన నేతల విషయంలో ఎలా స్పందిస్తుందనేందుకు కాలమే సమాధానం చెప్పనుంది.

# అభివృద్ధి పనులతో నిత్యం ప్రజలను పలకరించడమే తన బాధ్యత

### ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గంలో నిత్యం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలను పలకరించడమే తన బాధ్యత అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వారం అనంతరం ప్రొద్దుటూరు నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను శ్రీకారం చుట్టామన్నారు. గోపవరం పంచాయతీ పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ప్రజల సౌకర్యార్థం వారి కోరిక మేరకు రూ.5కోట్ల అంచనా వ్యయంతో అత్యంత సుందరంగా పార్కును నిర్మించేందుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించామన్నారు. రాచమల్లు కాలనీలో ఒకటిన్నర కోటి వ్యయంతో సిమెంట్ రోడ్లు, కాలువలు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. అరకటవేముల సోమాపురం గ్రామాలకు సంబంధించిన ఒక వంకపై కాజ్‌వే నిర్మాణానికి పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈనెల 21వ తేదిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామన్నారు. ఊటుకూరు వీరయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల రెండు కోట్లతో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్నా మన్నారు. 700మంది దివ్యాంగులకు వారికి కావాల్సిన పరికరాలను ఉచితంగా అందచేస్తున్నామన్నారు. ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో నిత్యం ప్రజలను పలకరించడమే తన బాధ్యత అన్నారు. తనకు సంబంధించిన సర్వం ప్రజలకే అంకితం అన్నారు. నియోజికవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయాలకు కారణం తనతో ఉన్న వైసీపీ శ్రేణులేనని తెలిపారు. పులివెందుల నియోజికవర్గం తరువాత ప్రొద్దుటూరు నియోజికవర్గమే వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ బలమైన నియోజికవర్గంగా ఉందన్నారు.అలాంటి నియోజికవర్గంలో టీ కప్పులో తుఫానులా అసమ్మతి ఏర్పడినా అన్నదమ్ములలో సర్దుకుపోతామన్నారు. కానీ సత్యానికి సాక్ష్యాలుగా నిలవాల్సిన పత్రికలే అబద్ధానికి వారసులుగా నిలవడం బాధాకరమైన్నారు. ప్రజా సంక్షేమం కోసం పత్రికలు పనిచేయాలే తప్ప రాజకీయ పార్టీల కోసం పనిచేసే పత్రికలు కరపత్రికులుగా మార్చుకోవాలని సూచించారు. ఇప్పటికైన పత్రికలు ప్రజలను చైతన్యవంతులుగా చేసే తీరుతా అబ్బధాలు ప్రచురించాలని సూచించారు.

టీడీపీ నాయకులు అందరు ఏకమై తనను ఓడించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రతిపక్ష టీడీపీ నాయకులకు విజ్ఞప్తి చేశారు. టీడీపీ టికెట్ వచ్చిన వారికి ప్రతి ఒక్కరు సహకరించి కృసి చేయాలన్నారు. ఒక్కొక్కరు ఒక రకంగా మాటలు చెప్పి తప్పించుకొనే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు. నియోజికవర్గంలో నిజంగా అభివృద్ధి జరిగింటే వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీని గెలిపిస్తారని తెలిపారు. బాబు అభివృద్ధి చేయలేదని ప్రజలు టీడీపీని గెలిపిస్తే గెలుపును స్వాగతిస్తామని తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆశయాలపట్ల...ఆసక్తి

## జనసేనలోకి వలసల వెల్లువ : యల్లటూరు శ్రీనివాస రాజు

### రెండు మండలాలలో 100 మంది చేరిక



రాజంపేట,డిసెంబర్ 17,ప్రభాతవార్త:

పవన్ కళ్యాణ్ ఆశయాలపట్ల అన్ని రకాల ఆశక్తి కల్గి, యూతే కాదు,అన్ని రకాల ఇతర పార్టీలకు చెందిన ప్రజలు అన్ని గ్రామాలనుంచి వలసలు వచ్చి జన సేన పార్టీలో చేరుతున్నారని,రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు యల్లటూరి శ్రీనివాస రాజు అన్నారు. ఆదివారం రెండు మండలాలైన రాజంపేట, నందలూరు మండలాలకు చెందిన వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పి. సభ్యుడు,ముస్లిం మైనార్టీ నాయకులు సుమారు వంద మందికి పైగా స్వచ్ఛందంగా రాజంపేట జనసేన పార్టీ కార్యలయం కు యల్లటూరి చేతుల మీదుగా పార్టీ కండువాలు వేయించుకొని పార్టీ తీర్థం పుచ్చుకొని పార్టీలో చేరారు. అనంతరం వీరిని ఉద్దేశించి యల్లటూరి మాట్లాడారు.రాజకీయ నాయకుల లో పవన్ కళ్యాణ్‌కు పల్లె, పల్లెలోను వర్గం, అన్ని కులాలలో వీరాభిమానులు ఉన్నారన్నారు. రాజకీయాలలో నిర్ధిష్టమైన ఆశయ సాధన, అంబేద్కర్, సిద్ధాంతాలు బావనలు కల్గిన నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో పదవులు, అధికారాలు, హోదాలు ఉంటేనే రాజకీయం చేసే నాయకులు ఉన్నారన్నారు. ఇవి ఏవి లేకుంటే వారిని నమ్మిన,ప్రజల ను, కార్యకర్తలు ను గాలికి వదిలేసి వారి దారి వారు చూసుకొని వెళ్లి పోతారన్నారు. కానీ పవన్ కళ్యాణ్ అధికారాలు,పదవులు ఆశించే నాయకుడు కాదన్నారు. తాను ఓడినా, పార్టీ రాకపోయినా అతని వెంట పార్టీని నమ్ముకొని ఉన్న ప్రజలను, కార్యకర్తలు ను వదలకుండా తాను నమ్ముకున్న సిద్ధాంతాల ప్రకారం వారితోనే ఉన్న ఆశయాలు కల్గిన నాయకుడు పవన్ కళ్యాణ్ అన్నారు. ఈయన ఆశయాలు చూచి పార్టీలోకి వచ్చిన కార్యకర్తలు కు రాబోయే ఎన్నికలలో జనసేన, టిడిపిల సమ్మేళనంతో వచ్చే అధికారం అందరికి అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

# ప్రభుత్వానికి రధసారధులు వాలంటీర్లే

## రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జు రెడ్డి

రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :



జగనన్న ప్రభుత్వానికి రధ సారదులే వాలింటీర్లు అని రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంటక మల్లికార్జు రెడ్డి కొనియాడారు. అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారదులుగా ఉంటూ జగనన్న పరిపాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలన్నీ వాలింటీర్ల ద్వారా అందుతున్నాయన్నారు. వారి సేవలు మరువ లేని వన్నారు. జగనన్న వాలింటీర్ల మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమ సేవలు అందించాలన్నారు. రాబోయో ఎన్నికల్లో జగనన్నకు అండగా ఉంటూ వైసిపి పార్టీ తరపున పని చేస్తూ ఎన్నికల్లో వైసిపి పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించుకొని తిగిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. ఆ బాధ్యత అందరిపైన ఉందని గుర్తు చేశారు. ఈ నెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న జన్మదినం సందర్భంగా వాలింటీర్లందరికి వారి సేవలను గుర్తించి రాబోవు నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలుపుతూ వారికి ఆయన స్వంత ఖర్చులతో బట్టలు బ్యాగును పంపిణీ చేశారు. ప్రతి వాలింటీర్ కి ఆయన చేతుల మీదుగా అందజేశారు. ముందుగా ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వాలింటీర్లకు వైసిపి నాయకులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో మండలంలోని పలువురు నాయకులు జగనన్న పరిపాలన గురించి, ఆయన ప్రజలకు చేస్తున్న సేవల గురించి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పరిపాలనలో ప్రతి పేద వారు, పేద మహిళలు, పేద రైతులు సుభీక్ష్యంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వాలింటీర్ల సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు శివరాం, మండల వైసిపి కన్వీనర్ ఉమా మహేశ్వర్ రాజు, మండల వైసిపి నాయకుడు కుళాయి రెడ్డి, విఆర్ వెంకట్రామి రెడ్డి, గాలివీటి వీరనాగిరెడ్డి, జిల్లా బిసి సంఘం అధ్యక్షుడు మోడెం నాగభూషణం, ఈఓపీఆర్‌డి రామ చంద్రారెడ్డి, మండల సర్పంచులు, ఎంపీటీసీలు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌరవమే లేదు... వేతనం లేదు

## 30 నెలలుగా మనోవేదనలో సర్పంచులు

రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :

రాష్ట్రంలో వైసిపి అధికారంలోనికి వచ్చిన నాటి నుండి స్థానిక సంస్థల ప్రజాప్రతినిదులకు గౌరవం లేకుండా పోయింది కనీసం గౌరవ వేతనం కూడా లేని దుస్థితి వైసిపి ప్రభుత్వం అధికారంలోని వచ్చిన రెండేళ్ల తర్వాత జరిగిన సర్పంచుల ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతానికి చెందిన వైసిపి ద్వితీయ శ్రేణి నాయకులు తక ప్రభుత్వమే అధికారంలో ఉందని తాము గ్రామ సర్పంచుగా ఎన్నికైతే అనుకున్నది సాధించవచ్చు అన్న ఉద్దేశ్యంతో రంగంలోనికి వచ్చారు. ఒక వైపు అధికారాన్ని మరోవైపు ధనాన్ని అడ్డుగా పెట్టుకొని స్థానిక సంస్థల్లో విజయకేతనం ఎగురవేశారు. జిల్లా వ్యాప్తంగా 90 శాతం గ్రామ పంచాయితీ లో వైసిపి మద్దతు దారులే సర్పంచులుగా కొనసాగుతున్నారు. ఇక సర్పంచులుగా ఎన్నికైన నాటి నుండి స్థానికంగా ఏదో చేద్దాం అని తలచి గ్రామ పంచాయితీలో ఉన్న నిధులు తాము అనుకున్న విధంగా ఖర్చు చేయవచ్చు అనే ఉద్దేశ్యంతో అనేక రకాల పనులు చేశారు. అలా పనులు చేస్తున్న క్రమమంలోనే పంచాయితీ పంచాయితీ అకౌంట్లో ఉన్న నిధులను ప్రభుత్వం తమ అకౌంట్ లోనికి జమ చేసుకుంది. సర్పంచులుగా కొత్తగా వచ్చిన సమయం కదా అని మొదట్లో వదిలేశారు. రాను రాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను కూడా ప్రభుత్వమే వాడేసుకుని చేసిన పనులకు బిల్లులు రాక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సర్పంచులు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. మరోవైపు సర్పంచులకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా ఇవ్వని దుస్థితి ఏర్పడింది. జిల్లాలో సర్పంచ్ ఎన్నికలు జరిగి 30 నెలలు కాగా ప్రారంభంలో నాలుగైదు నెలలకు మాత్రమే గౌరవ వేతనం ఇచ్చింది. ఇక రెండేళ్ల నుండి గౌరవ వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ వస్తుంది. సర్పంచులకు ఏ నెలకు ఆనెల రూ.3000లు గౌరవ వేతనం ఇవ్వడం లేదంటే ప్రభుత్వం పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు గ్రామాల్లో నిరంతరం ప్రజలతో ఉండే సర్పంచులకు ఒకవైపు కనీస గౌరవం లేకుండా పోతుండగా ఇంకోవైపు ప్రభుత్వం ఇవ్వాల్సిన గౌరవ వేతనం కోసం సర్పంచుల సంఘం జిల్లా స్థాయిలో అనేక సార్లు ఉన్నతాధికారులు కలసి విన్నవించినా పట్టించుకోని పరిస్థితి వచ్చిందంటే సర్పంచుల మనోవేధన ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# రిమ్స్‌ను తనిఖీ చేసిన డీఎస్పీ

కడప క్రైం, డిసెంబరు 17, ప్రభాతవార్త:



నగరంలోని రిమ్స్ పోలీసు స్టేషన్‌ను కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ ఆది వారం వార్షిక తనిఖీ ని ర్వహించారు. పరిసరాలు పరిశీలించారు. ఆవరణ లో పచ్చదనం పెంపొం దించాలని, ఆహ్లాదకరం గా ఉండేలా చర్యలు చేప ట్టాలని రిమ్స్ పీఎస్‌సీఐకే రామచంద్రకు సూచించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని ఆదేశించా రు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దిశ రిసెప్ష న్ సెంటరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ రోడ్డు, ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## 20న కారు వేలం

రామాపురం, డిసెంబరు 17, ప్రభాతవార్త

అక్రమ మద్యం కేసులో పట్టుబడిన కారును ఈనెల 20వ తేదీ బుధవారం ఉదయం 10.30 గంటలకు వేలం వేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం 10.30కు రామాపురం పోలీసు స్టేషన్ ఎదుట కారు వేలం పాట బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని అవసరం ఉన్న వారు ఈ వేలం పాటలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

## నెలరోజులవుతున్నా న్యాయం జరగలేదని బాధితురాలి ఆవేదన



బాధితురాలు ప్రయాణించిన కారు, బాధితురాలు రత్నమ్మ ఆమె భర్త

ఓబులవారిపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త

నవంబర్ 19వ తేదీన తనకు మత్తుమందు ఇచ్చి తన ఒంటిపై ఉన్న బంగారు నగలను దోచుకున్న సంఘటనలో ఇప్పటి వరకు తనకు న్యాయం జరగలేని బాధితురాలు దేవరపలి రత్నమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఓబులవారి పల్లె మండలం చిన్నఓరంపాడు క్రాస్ రోడ్డు నుంచి రాజంపేటకు తన నాలుగు సంవత్సరాల చిన్నారితో రాజంపేటకు వెళ్లేందుకు క్రాస్ రోడ్డు వద్ద నిలిచి ఉండగా కోడూరు నుంచి కడప మీదుగా వస్తున్న కారుని ఆపి అందులో ఎక్కి ప్రయాణిస్తున్న సమయంలో మార్గ మధ్యలో కారులో ఉన్న మహిళ, మరో వ్యక్తి తనకు మత్తు మందు ఇచ్చి ఒంటిపై నగలు దోచుకున్నారని తెలిపారు. వాటి విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందన్నారు. జరిగిన సంఘటనపై తాను పోలీసులను ఆశ్రయించాననీ, అయినా ఇప్పటి వరకు తనకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితురాలు రత్నమ్మ, ఆమె భర్త వెంకటరమణ వాపోయారు. ఈ విషయమై హెడ్ కానిస్టేబుల్ కొండయ్యను ప్రభాతవార్త వివరణ కోరగా బంగారు పోయిన విషయం నిజమేనని కానీ కారులో ఉన్న వారు తీసుకోలేదని విచారణలో చెప్పారని ఎవరు తీసుకుంది ట్రేస్అవుట్ చేస్తున్నామని చెప్పారు. బాధితులు ఓబులవారిపల్లె మండలం జెడ్‌హెచ్‌డీ సెకండ్ కాలనీ వాసులని ఆయన వివరించారు. ఎస్సై సెలవులో ఉన్నందున కొంత జాప్యం జరుగుతోందని ఎస్సై వచ్చిన వెంటనే విచారించి బాధితురాలు రత్నమ్మకు న్యాయం చేస్తామన్నారు.

## పసుపు సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

మైదుకూరు రూరల్,డిసెంబర్ 17,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు మండలంలోని వనిపెంట ఏరియా ఆతిరెడ్డి పల్లె వైయస్సార్ కృషి విజ్ఞాన కేంద్రంలో రైతులకు ఈ నెల 19,20వ తేదీలలో పసుపు సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణ, కృషి విజ్ఞాన కేంద్రం, వనిపెంటలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రైతు సోదరులు అందరు హాజరు కావాలని డాక్టర్ యం.బాలకృష్ణ సీనాయర్ శాస్త్రవేత్త,మరియు అధిపతి,కృషి విజ్ఞాన కేంద్రం వారు తెలియజేశారు.

## గ్యారేజీ రికార్డులు తనిఖీ చేసిన భాస్కర్

జమ్మలమడుగు, డిసెంబరు 17, ప్రభాతవార్త



ఏపీఎస్ ఆర్టీసీ జమ్మలమడుగు డిపో గ్యారేజీని ఆదివారం కడప డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు భాస్కర్ పరిశీలించారు. గ్యారేజీలోని రికార్డులు, బస్సులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పలు విషయాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్, గ్యారేజీ ఏఎంఎఫ్ కంబగిరి స్వామి, అధికారులు, గ్యారేజీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్ల దినోత్సవం



కడప వైద్యవిభాగం, డిసెంబరు 17, ప్రభాతవార్త

జిల్లా ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కడప ఉపఖజానా అధికారి రవికుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు జాతి నిర్మాణ సారథులనియు వారి అనుభవం అపార మైనదని వారి సూచనలు ఆచరిస్తే ఏ దేశమైన అభివృద్ధి పథంలో రాణిస్తుందని కడపలోని పెన్షనర్లకు ఎలాంటి సమస్యలు లేకుండా మేము కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులను పెన్షనర్లను మానసికంగా వేధించే ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం మానసికంగా వేధించే ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం మనజాల దన్నారు. సంఘ గౌరవాధ్యక్షులు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, రాధాకృష్ణ, బాల ఎల్లారెడ్డిల నేతృత్వంలో 75 వసంతాలు పూర్తి చేసుకున్న 38 మంది పెన్షనర్లను ఘనంగా సన్మానించి ముద్రా డ్యాన్స్ స్కూలు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కోశాధికారి నాగేష్ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో గానుగపెంట హనుమంతరావు, నారాయణ రెడ్డి, సుబ్బారెడ్డి, చలపతి, నారాయణ, నాగయ్య, బద్వేలు పెన్షనర్ల సంఘం బాధ్యులు, ముద్దనూరు సంఘ బాధ్యులు, రాయల్ కరీముల్లా హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏకగ్రీవంగా ఎస్‌టియు నూతన కార్యవర్గం

పుల్లంపేట, డిసెంబరు 17 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియు రాజంపేట రీజియన్ సమావేశంలో పుల్లంపేట మండల ఎస్‌టియు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల నాయకులు నరేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పుత్తనవారిపల్లె వద్ద కెఎన్ఆర్ గార్డెన్స్ నందు జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికలో మండల అధ్యక్షులుగా సయ్యద్ సర్తాజ్‌హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా సిద్దయ్య, ఆర్థిక కార్యదర్శిగా శివరాంప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. మహిళల్లో ఆర్థిక కమిటీ మెంబర్‌గా శ్రీవాణి, మహిళా కన్వీనర్‌గా జిపి హైమావతిని ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎను న్నకోబడినవారు మాట్లాడుతూ సంఘం నియమాలకు కట్టుబడి పనిచేస్తామని, మండలంలో సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు. కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడంలో సహకరించిన జిల్లా నాయకులకు నరేంద్రనాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## 11వ రోజు రితీష్‌రెడ్డి పాదయాత్ర

పోరుమామిళ్ళ రూరల్, డిసెంబర్ 17ప్రభాతవార్త:

బి.కోడూరు మండలంలోని మేకవారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద 11వ రోజు పల్లెపల్లెకు రితీష్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎస్. వెంకటాపురం నుండి రౌతుపల్లె, రేపల్లె, దపిలేశ్వర స్వామి కొండపై నుండి మేకవారిపల్లె మాధవరాయన పల్లె, పాయలకుంట్ల క్యాంప్ స్థలం వరకు పాదయాత్ర కొనసాగించారు. బి.కోడూరు టీడీపీ నాయకులు, మాధవ రాయనపల్లె క్రాస్‌రోడ్డు వద్ద ఘనస్వాగతం పలికి వారిని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బొజ్జ రోశన్న, మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి, గోడి రమణారెడ్డి, టీడీపీ నాయకులు వెంగల నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, శివారెడ్డి, గుంత చంద్ర, ఓబుల్‌రెడ్డి, బాల ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగిన కృష్ణయ్య మృతి

కమలాపురం, డిసెంబర్ 17ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో గత గురువారం రైతు కృష్ణయ్య యాదవ్ అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మృతి చెందడం జరిగింది. మృతి చెందిన కృష్ణయ్య భార్య రెండు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. వారికి ఇరువురు సంతానం. కుమారుడు బి.టెక్, కుమార్తె ఇంటర్ చదువుతున్నారు. కృష్ణయ్య మృతితో గ్రామం శోకసముద్రంలో మునిగిపోయింది.

## శిల్పారామంలో అలరించిన చిన్నారుల ఆట పాట..

కడప కార్పొరేషన్, డిసెంబరు 17, ప్రభాతవార్త



కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు తమ డ్యాన్స్ ప్రతిభతో సందర్శకులను, వీక్షకులను అలరించారు. విస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో ఆదివారం కడప శిల్పారామంలోని శిల్ప కళా వేదికపై కమలాపురం చెందిన కిశోర్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు, సినీ భక్తి, పల్లె జాన పద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి పి.శివప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు.

## సంక్రాంతి సందర్భంగా క్రీడా పోటీలు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 17, ప్రభాతవార్త



నగరంలోని రెడ్డీస్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో భాగంగా ఆదివారం కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 10 టీములు పాల్గొన్నాయి. లీగ్ పద్ధతిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు శివ శివాని స్కూలు ఇంగ్లీష్ మీడియం హైస్కూలు మైదానంలో నిర్వహించారు. కార్యక్రమాన్ని పూజా కార్యక్రమంలో ప్రారంభించారు. రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కె.నాగిరెడ్డి ఆధ్వర్యంలో సభా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా డా.కె.రామసుబ్బారెడ్డి, వ్యాయామ విద్య విభాగాధిపతి వైవీ యూనివర్శిటీ ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి, కోశాధికారి గుడ్ల ఆదినారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, మద్దికె సుబ్బారెడ్డి, అశోక్‌రెడ్డి, వెంకటరెడ్డి, శివ శివాని స్కూలు కరస్పాండెంట్లు ఎం.రమణి, నాగేంద్ర, శివనారాయణ రెడ్డి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు గ్రామీణ క్రీడలైన కర్రసాము, చెక్కబజన, కోలాటం, ముగ్గుల పోటీలు వృషభ రాజములచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నామని అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సభ్యులు తెలిపారు.

## చంద్రబాబు అయితేనే సమస్యలు పరిష్కారం

### – భవిష్యత్తుకు గ్యారెంటీలో పుత్తా

పెండ్లిమర్రి, డిసెంబరు 17, ప్రభాతవార్త



మండలంలోని చీమలపెంట గ్రామ పంచాయతీలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కమలాపురం నియోజకవర్గ పుత్తా నరసింహారెడ్డి ఇంటింటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. టీడీపీ అధికారం లోకి వస్తే ప్రజల సమస్యలన్నీ తీరుతాయన్నారు. మళ్లీ చంద్ర బాబును సీఎం చేయాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు గంగిరెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, గంగన్న, చంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెలవు రోజు ఐసిడీఎస్ అధికారుల అత్యుత్సాహం

### అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి

రాయచోటి రూరల్, డిసెంబరు 17, ప్రభాతవార్త



ఆదివారం సెలవు రోజు ఐసిడీఎస్ అధికారుల అత్యుత్సాహం ఎవరికోసం అని ఐసిడీఎస్ సూపర్‌వైజర్ లబ్ధిదారులను, పిల్లలను కాకుండా అందులోనూ ఆదివారం సెలవు రోజు అని కూడా చూడ కుండా ప్రైవేటు వ్యక్తులను అధికార పార్టీ నాయకులను వెంట బెట్టుకొని దౌర్జన్యంగా సెంటర్ల తాళాలు పగలగొట్టి సెలవు రోజు స్టాకు దించి అంత ఆర్భాటంగా పంపిణీ చేయాల్సిన అవసరం ఏమిటి, ఎవరి కోసం అధికారులు పనిచేస్తున్నారో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలు కూడా వారే బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని అంగనవాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కన్వీనర్ నాగేశ్వరి హెచ్చరించారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లా డుతూ ఎన్నో ఏళ్లుగా చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకుం టున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. అంగనవాడీ వర్కర్లు న్యాయ పరంగా అడుగుతున్న డిమాండ్ల పరిష్కా రానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని లేనిపక్షంలో సమస్య మరింత ఉధృతం కాకుండా చూడాలని ఆమె కోరారు.

## రాజంపేట మార్కెట్‌కమిటి చైర్మన్‌గా మురళీ, సుమిత్ర

రాజంపేట అర్బన్, డిసెంబరు 17 ప్రభాతవార్త

రాజంపేట వ్యవసాయ మార్కెట్‌కమిటి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా పోలి మురళిరెడ్డి, సుమిత్రలను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే మేడా వెంకటమల్లికార్జునరెడ్డి గౌరవాధ్యక్షునిగా మార్కెట్‌కమిటీని నియామకం చేస్తూ జిఒ ఆర్‌టి నంబరు 871 ఉత్తర్వులు వెలువడ్డాయి. కమిటీలో మొత్తం ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కూడా సభ్యులుగా ఉంటారు. ఇక మార్కెట్ కమిటీలో సభ్యులుగా చెంగం శివప్రసాద్‌గౌడ్, పాపినేని వేణుగోపాల్ రెడ్డి, చిక్కిబోయిన హరిబాబు, రామిరెడ్డిగారి మమత, షేక్ ప్యారిజాన్, కత్తి నరసింహులు, జగన్నాథం వెంకటసుబ్బమ్మ, పిండిబోయిన లక్ష్మీదేవి, పల్లె మాధవి, బొమ్మవరం రఘునాథ్‌రెడ్డి, దొమ్మరాజు గోపాల్‌రాజు, అంబటి మధు, నరసిం హులు, బిటి సునీత, మన్నూరు సింగిల్‌విండో అధ్యక్షులు, పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్, తాళ్లపాక సర్పంచ్, మార్కెటింగ్‌శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కూడా కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ పదవీకాలం సంవత్సరంగా నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్, క్రాస్ కంట్రీ పోటీలు విజయవంతం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



బాషా అథ్లెటిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేది టీవీఆర్ హైస్కూల్ సమీపంలో బాలురకు, బాలికలకు జిల్లా స్థాయి క్రాస్ కంట్రీ పోటీలలో జిల్లా నలు మూలల నుంచి 50మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలు పొందిన క్రీడాకారులు 16లోపు బాలురు 2కి.మీ పోటీలో గంగాధర్, 18 లోపు బాలురు 6కి.మీ పోటీలో నవరాజు, ఎస్.భాను ప్రకాష్‌రెడ్డి, ఎం.విష్ణు, ఎం.బ్రహ్మం, పురుషుల 10కి.మీ పోటీలలో సింహాచలం, 16లోపు బాలికల 2కి.మీ పోటీలలో అశ్వని గెలు పొందారు. ఇందులో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కాబడ్డారని వీరిని ఈనెల 24వ తేది ఆదివారం కాకినాడ జిల్లా సామర్లకోటలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప (దూరపు పరుగుపందెం) పోటీల్లో పాల్గొనాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు కరపత్రాలు అందచేశారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు వెంకటసుబ్బయ్య, అంకారావు, చరణ్‌కుమార్‌రెడ్డి, నాగేశ్వరరావు సహకరించారని వారందరికి నిర్వాహకులు ఆహ్మర్‌బాష అథ్లెటిక్ ఫౌండేషన్ జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీరకళ్యాణ్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## అంగన్వాడీలకు దీక్షకు యుటిఫ్ నాయకుల మద్దతు



మైదుకూరు డిశంబరు 17, ప్రభాత వార్త

మండల ఎంపిడివో కార్య లయం ఆవరణంలో అంగన్వాడి కార్యకర్తలు వారం రోజుల నుండి నిర్వహిస్తున్న దీక్షకు ఆదివారం అంగన్వాడి స్కూల్‌లో చదువుచున్న పిల్లల తల్లులు యుటిఫ్ నాయకులు మద్దతు ప్రకటించారు. యుటిఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి రాక ముందు ఇచ్చిన హామీలను నేను అధికారంలోకి వచ్చిన వారం,పది రోజులలొనె తీరుస్తానని మాట ఇచ్చి ఈ రోజుటికి 5సంవత్సరములై ఎన్నికలొస్తున్న అంగన్వాడీలను పట్టించుకోకుండా వారి సమస్య లను కూడ వినడం లేదని అన్నారు, చాలిచాలని జీతంతో ఈరోజు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు, బ్రతకలెని పరిస్తితిలో ఉద్యమాలు చేస్తూంటె చర్చలు జరపాల్సింది పోయి చర్చలు జరపకపోగా బెదిరింపు దోరనిలో అధికారుల చేత తాళాలు పగల గొట్టి మేమే వాలంటీర్ల ద్వార నడుపుతామనడం భాధాకర మన్నారు,అనంతరం రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ షేక్ బాబ్జికి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షురాలు చెన్నమ్మ, శోభ, సిఐటియు ధనలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్య క్షులు గంగావతి, యస్‌యఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు సునీల్, సిపిఐ నాయకులు పి.శ్రీరాములు, పీరయ్య, షావల్లి అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గోన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు

### – తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు



కడప వైద్యవిభాగం, డిసెంబరు 17, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని తెదేపా నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, తెదేపా సీనియర్ నాయకులు ఆలంఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డిలు అన్నారు. ఆదివారం నగరంలోని అంగన్ వాడీ వర్కర్లు 5 రోజులుగా చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపారు. కడప నగరంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం తక్షణమే స్పందించి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మాజీ ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐకమత్యంతో పోరాడాలి

రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :

జిల్లాలోని పద్మశాలి కులస్తులందరూ ఐకమత్యంగా ఉంటూ తమకున్న సమస్యలపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని కువైట్ పద్మశాలి అసోషియోషన్ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణం సుద్దలవాండ్లపల్లె లోని వీరబ్రహ్మేంద్ర స్వామి గుడిలో ఆదివారం పద్మశాలి కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఎవరైనా అనాథ పిల్లలు ఉన్నా చదువులేక పిల్లలు ఉన్న వారికి తోడ్పాడు అందిస్తూ వారు చదువులకు సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతున్న పేదవారి పట్ల అండగా పద్మశాలి వెల్ఫేర్ అసోసియోషన్ కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమమంలో పురుషోత్తం, నరసింహులు, మురళీకృష్ణ రవీంద్రబాబు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### ఏపి గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధ నాయక్ డిమాండ్

రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :

గిరిజన ఉద్యోగి పట్ల భౌతిక దాడికి పాల్పడినటువంటి వారిపైన కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్రప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాధ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు మూడే శంకర్ బాధితుడు కమేష్ నాయక్‌తో కలిసి స్థానిక రాయచోటిలోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్నటి రోజున కలెక్టరేట్ ఆవరణంలో గృహ నిర్మాణ శాఖ స్వయాన పిడి సాంబయ్య నేతృత్వంలో జరుగుతున్న నేపద్యంలో తోటి ఉద్యోగస్తుడు శ్రీహరి, పిడి సాంబయ్య సహకారంతో తోడి ఉద్యోగుల సమక్ష్యంలోనే భౌతిక దాడులకు పాల్పడుతూ రకరకాల అసభ్య పదజాలాలు మాట్లాడడం దౌర్భాగ్యమని అలాంటి వారిని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అందులో బాగంగానే పిడి సాంభశివయ్య సహకారంతో శ్రీహరి భౌతిక దాడులకు పాల్పడ్డాడని గిరిజన ఉద్యోగి తెలిపారు. అంతేగాకుండా రమేష్ నాయక్‌కు ఏఈఈగా ఇన్‌చార్జి ఇవ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ పిడి సాంబసివయ్య రెండు లక్షలు రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తూ అవి ఇవ్వకపోగా సర్టిఫికేట్ వెరిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నాడని వాపోయాడు. నారాయణ రెడ్డి పల్లె హౌసింగ్ లేఅవుట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు నాణ్యమైన గృహాలు ఇవ్వాలనేటువంటి బృహత్తరమైన కార్యక్రమమంలో బాగంగా చేపడుతుంటే కంచే చేను మేసినట్లుగా పిడి సాంబశివయ్య ఈడీలు దాదాపు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అమ్ముకున్నారని వారిపైన చట్టప్రకారం విచారణ చేపట్టి క్రిమినల్ కేసు కట్టాలని డిమాండ్ చేశారు. అందులో బాగంగానే చాలా మంది ఏఈలు వందల కొద్ది సిమెంట్ బస్తాలు స్టీలు అమ్ముకొని పేదల కడుపు కొట్టారని ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి అలాంటి వారిని శిక్షించాలన్నారు. గిరిజన ఉద్యోగికి న్యాయబద్ధంగా చట్టబద్ధంగా న్యాయం చేయకపోతే తప్పకుండా గిరిజన సంఘాల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఎస్‌సి కాలనీని సందర్శించిన బిజెపి నాయకులు



కడప డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి ఇంటికి బీజేపీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం చింతకొమ్మ దిన్నె మండలం బుసిరెడ్డి పల్లి పంచాయతీలో ఎస్‌సి కాలనీ సందర్శించటం జరిగింది. కార్యక్రమంలో కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ గుత్తిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండల నాయకులు ప్రసాద్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మహేష్ రెడ్డి, గణేష్, నారాయణరెడ్డి పాల్గొన్నారు. అసెంబ్లీ కన్వీనర్ ప్రజలతో మాట్లాడుతూ బీజేపీ పథకాలు ప్రజలకు వివరిస్తూ విశ్వకర్మ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన, పీఎం ఆవాస్ యోజన, స్వచ్ భారత్ మొదలగు పథకాలు వివరించారు.

## ఏపీఎన్ఆర్టీఎస్ ప్రవాసాంధ్ర భరోసా బీమా

కడప కార్పొరేషన్, డిసెంబరు 17, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రులు తప్పకుండా ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు చేసుకోవాలని ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ వెంకట్ మేడపాటి విజ్ఞప్తి చేశారు. 2024 జనవరి 15 నుంచి ప్రవాసాంధ్ర భరోసా బీమా కొత్త పాలసీ వస్తోందన్నారు. ప్రీమియం డబ్బులు పెరిగే అవకాశం ఉన్నందున ఇప్పుడున్న ప్రీమియం 3 సంవత్సరాలకు గాను ఉద్యోగ వలస కార్మికులకు రూ.550, విద్యార్థులకు రూ.180లు బీమా నమోదు చేసుకోవాలని అభ్యర్థించారు. ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ మాట్లాడుతూ ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు చేసుకున్న వారెవరైనా ప్రమాద వశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు రూ.10లక్షల ఏపీ ఎన్ఆర్టీఎస్ వారు ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఇప్పిసానతరని తెలిపారు. నరపమాదం జరిగి ఇతర ఆపరేషన్ చేసుకున్న లక్ష రూపాయల వరకు చికిత్స కోసం అయిన ఖర్చు బిల్లులు ఇస్తే లక్ష రూపాయల వరకు ఇన్సూరెన్స్ కంపెనీ వారి ద్వారా ఇప్పిస్తారని పేర్కొన్నారు. మహిళలకు ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు చేసుకున్న 9 నెలలు తరువాత ప్రెగ్రెన్సీ అయి జనరల్ డెలివరీ అయితే 35 వేలు, సిజేరియన్ అయితే రూ.50వేలు, ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఏపీ ఎన్ఆర్టీఎస్ ఇప్పిస్తుందని చెప్పారు. విదేశాలో ఏ సమయంలో ఏమవతుందో మనకు తెలియదు. మనపై నమ్మకం పెట్టుకున్న మనపై ఆధారపడి ఉన్న కుటుంబాలు కష్టపడకుండా విదేశాలలో ఉన్న ముఖ్యంగా గల్ఫ్‌లో ఉన్న తప్పకుండా ప్రవాసాంధ్ర భరోసా బీమా నమోదు చేసుకొని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించండి.

## బీజేపీ పట్టణ మహిళా మోర్చా కమిటి నియామకం

ప్రొద్దుటూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణ బారతీయ జనతా మహిళా మోర్చా విభాగానికి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు నల్లదిమ్మ కుమారిని నియమించారు. ఉపాధ్య క్షులు గా ఈశ్వరి, చైతన్యకుమారి,జనరల్ సెక్రటరీ దేవి రాజేశ్వరి, పల్ల మునెమ్మ, సెక్రటరీలుగా ఆదిలక్ష్మి, స్వాతి, జ్యోతి, సంజీవలలిత, శ్రావణి, పద్మావతి, రాధ, లక్ష్మి భారతి, జయలక్ష్మిను పట్టణ మహిళా మోర్చా విభాగంలో నియమిం చారు. నూతనంగా ఏర్పడిన మహిళా మోర్చా విభాగం పార్టీ తరపున మహిళల సమస్య లపై పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంకధార నరేంద్రరావు, అసెంబ్లీ కోకన్వీనర్ పర్లపాడు గౌరిశంకర్, జనరల్ సెక్రటరీ పరమేశ్వర రావు, జిల్లా కార్యవర్గసభ్యులు ప్రకాష్, చిన్నా పాల్గొన్నారు.

## లక్ష్య కార్డియాక్ సెంటర్‌లో 33వ ఉచిత వైద్య శిబిరం



ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త

ప్రతి నెల మూడవ ఆదివారం నాడు ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్ కంటి ఆసు పత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాత కోట శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం నాడు(17/12/2023) 33వ ఉచిత వైద్య శిబిరం నిర్వ హించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్‌రెడ్డి 40 మంది రోగులకు ఉచితంగా పరీక్షించి వీరికి 21మందికి ఉచితంగా ఈసీజీ 8మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 32మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 17, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గం శ్రీనివాస్‌నగర్ లో జనసేన పార్టీ కార్యాలయం ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప జిల్లా జనసేన ఇంచార్జ్‌సుంకరశ్రీని వాస్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి ముఖరం చాంద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రొద్దుటూరు జనసైనికులను అభినందిం చారు. అనంతరం వారు వైసీపీ ప్రభుత్వ అక్రమాలను, దుర్మార్గపు పాలనను ఎండ గట్టారు. పొత్తులో భాగంగా టీడీపీతో మిత్రధర్మాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వందలాది మంది జనసైనికులు పాల్గొని తమ హర్షాన్ని వ్యక్త పరిచి అభినందనలు తెలిపారు.

## సెలవులో కార్యదర్శి.. ఇబ్బందుల్లో ప్రజలు

దువ్వూరు, డిసెంబరు 17, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి గత 40 రోజులుగా సెలవుపై వెళ్లడంతో దువ్వూరు గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ పరిధిలో వివిధ రకాల పారిశుద్ధ్య పనులు, కుళాయిల ఏర్పాటు, మంచినీటి సరఫరా, విద్యుత్తు దీపాలు తదితర వాటిపై పర్యవేక్షణ లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. 40 రోజులుగా పంచాయతీ కార్యదర్శి సెలవుపై వెళ్లడంతో ఇన్‌ఛార్జి కార్యదర్శి ఉన్నా అతనికి పూర్తి అధికారులు లేవు. దీంతో పంచాయతీలో ఏవైనా చిన్న చిన్న పనులు చేయాలంటే నిబంధనల మేరకు అడ్డంకులు వస్తున్నాయి. అతని సెలవు కాలం జనవరి 1 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. జనవరి 1వ తేదీ జాయిన్ అయి తిరిగి సెలవుపై వెళ్తున్నట్లు సమాచారం. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. జనన, మరణ ధ్రువీకరణ పత్రం, ఆన్‌లైన్ భవనాల గుర్తింపు తదితర వాటికి ఇబ్బందులున్నాయి. జిల్లా పంచాయతీ అధికారులు ఒక నిర్ణయానికి వచ్చి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని దువ్వూరు ప్రజలు కోరుతున్నారు.

## కలికిరిలో జాతీయ ఇందన వారోత్సవాలు

కలికిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:



కలికిరిలో ఆదివారం ట్రాన్స్‌కో ఏఈ ముజీబర్ రెహమాన్ ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో కార్యాలయం నుంచి ఆర్టీసీ కార్యాలయం వరకు ట్రాన్స్ కో ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేటి సత్‌సంకల్పం రేపటి వెలుగు సహకారం అంటూ నినాదాలు చేశారు. ఇంధనాన్ని వృథా చేయవ ద్దు, మన అభివృద్ధిని మనమే అడ్డుకోవద్దు, అందరికీ విద్యుత్తు పొదుపు బాధ్యత అందరిదీ అంటూ నినాదాలు చేస్తూ ఇంధన పొదుపుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసప్రసాద్, బాలాజీ, అసిస్టెంట్ లైన్‌మెన్లు శివశంకర్, రెడ్డిబాషా, ప్రభాకర్, ఇర్ఫాన్, అరావత్, డ్యూటీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## సత్ఫలితాలిస్తున్న రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్ వేస్టింగ్ స్ట్రక్చర్

కలికిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో మహాత్మ గాంధీ జాతీయ, గ్రామీణ, ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మిస్తున్న రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్ వేస్టింగ్ స్ట్రక్చర్ ద్వారా సత్ఫలితాలిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలపై పడిన వర్షపు నీరు వృతాగా పోకుండా భూగర్భ జలాల్లో ఇమిడే విధంగా రూఫ్ టాప్ రెయిన్ వాటర్ హార్ వేస్టింగ్ స్ట్రక్చర్‌ను సుమారు ఒక్కొక్కటి రూ.57 వేలుతో ఉపాధి హామీ పథకం ఉద్యోగులు నిర్మిస్తున్నారు. ఈ పథకంపై మండలంలో ఎంపీడీవో గంగయ్య, ఏపీవో సుజాత ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ఈ పనులు చేపట్టడంలో టీఏలు రెడ్డిబాషా, మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## జైత్రయాత్ర విజయోత్సవ సభను విజయవంతం చేయాలి

– రాష్ట్ర రెడ్డి జేఏసీ సంఘం నాయకులు సత్యనారాయణరెడ్డి

కలికిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:



విశాఖలో ఈ నెల 20వ తేదీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్ర పూర్తి చేసి నిర్వహించనున్న జైత్రయాత్ర విజయోత్సవ సభను తెదేపా నాయకులు, మహిళలు, కార్యకర్తలు, సంఘం నాయకులు విజయవంతం చేయాలని తెదేపా సీనియర్ నాయకులు రాష్ట్ర రెడ్డి జేఏసీ సంఘం నాయకులు పి.సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాలన్నా, రైతులకు, మహిళలకు మంచి జరగాలన్నా జరగబోయే ఎన్నికల్లో తెదేపా విజయఢంకా మోగించాలన్నారు. పీలేరు నియోజకవర్గంలో టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ఇప్పటికే నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ఇసుక అక్రమ రవాణా, అక్రమ మద్యం తదితర వాటిపై అక్రమంగా కేసులు పెట్టి అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెదేపా విజయభేరి మోగిస్తుందని టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. లోకేష్ యువగళం పాదయాత్రలో ఇప్పటికే రెడ్డి జేఏసీ నాయకులు పులి సత్యనారాయణ పాల్గొని లోకేష్ అడుగులో అడుగు వేస్తూ పాల్గొన్నారు.

## రైల్వేస్టేషన్ సలహా మండలి సభ్యుడిగా భాస్కర్‌రెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:

భారత రైల్వేశాఖ గుంతకల్ డివిజన్ కురబలకోట మండల పరిధిలోని కురబలకోట రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యుడిగా తంబళ్లపల్లె మండలం బీజేపీ అధ్యక్షుడు అయ్యగారు భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ విషయమై రైల్వే గుంతకల్ డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ పి.రవి నుంచి ఉత్తర్వులు అందినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా భారతీయ జనతా పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవ రైల్వే స్టేషన్ సలహా మండలి సభ్యులుగా ఎంపిక చేసినందుకు ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తంబళ్లపల్లెలో బీజేపీ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భాస్కర్‌రెడ్డి ఎంపికపై నాయకులు శంకర్‌రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, గాండ్ల సుబ్బయ్య, పిల్లస్వామి నాయక్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## బీజేపీ అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తాం

– మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి

తంబళ్లపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయి లోకేష్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి బీజేపీ సంస్థాగతంగా బలోపేతం కావడానికి కృషి చేస్తామని మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం తంబళ్లపల్లె మండలంలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పథకాలు రేషన్ ఉచిత బియ్యం, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారంతో పాటు రూ.5వేలు, చిన్నారులకు బాలామృతం కిట్, ఉజ్వల పథకంలో గ్యాస్, కూలీలకు ఉపాధి హామీ, పక్కా గృహాలకు రూ.1.80లక్షలు, ఆయుష్మాన్ భవ, రూ.6లక్షలు విలువ గల ఆరోగ్య బీమా కార్డు, రైతులకు రైతు భరోసా, యూరియా, డీఏపీ సబ్సిడీ, ఇంటింటికి తాగునీటికి జలజీవన్ మిషన్, స్వచ్ఛభారత్ కింద మరుగుదొడ్ల నిర్మాణం ఇంకా పలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎంతో అభివృద్ధి చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట నాయకులు రామిగానిపల్లి శంకర్‌రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య, నాగరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి నినాదం

ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ

పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః




మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో పీలేరు క్రాస్‌రోడ్డు నాలుగురోడ్ల కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవహారం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో పీలేరు మండల అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అభివద్ధి కావాలన్నా సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్నా, ప్రత్యేక హోదా ఇవ్వాలన్నా, కాంగ్రెస్ పార్టీ గెలుపే ద్యేయంగా పనిచేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కాంగ్రెస్‌కు రెండు కళ్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ కన్వీనర్ రెడ్డిసాహెబ్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, తంభళ్ళపల్లె కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, మదనపల్లె కన్వీనర్ లీల శ్రీనివాస్, మదనపల్లె, కాంగ్రెస్ నాయకులు రామచంద్రన్, ఎన్‌ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ, జిల్లా అధ్యక్షులు సంపత్, పీలేరు నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీరంగి నుంచి తిరుమల చలో పాదయాత్ర



బి.కొత్తకోట, డిసెంబరు 17, ప్రభాతవార్త:

బి.కొత్తకోట మండలం బీరంగికి చెందిన శ్రీవెంకటేశ్వర స్వామి భక్తులు 80 మంది పాదయాత్రతో బయలు దేరడానికి శ్రీకారం చుట్టారు. ఆదివారం ఉదయం తిరుమల పాదయాత్ర బృందం నాయకులు వెంకటేష్, రామ్మూర్తి, వెంకటప్ప, కేశప్పలు ఆధ్వర్యంలో స్థానిక ఆలయంలో పూజలు నిర్వహించి పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి అనంతరం పాదయాత్రతో బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి సందర్భంగా బీరంగి గ్రామం నుంచి వెంకటేశ్వర స్వామి భక్తులు తిరుపతి తిరుమల వెంకటేశ్వరస్వామి భక్తులు, తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి పాదయాత్రతో సందర్శించుకోవడం ఆనవాయితీగా వస్తున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్ర ఈనెల 23న తిరుమల కాలిబాటక ద్వారా తిరుమల చేరుకొని స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ, శంకర, రవవి, కళావతి, సుజాత, శోభ, రాజేశ్వరి, శాంతమ్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## చెరువుకు గండి-రైతులకు కడగండ్లు

కురబలకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



కురబలకట మండలం పిచ్చలవాండ్లపల్లె గ్రామం పరిధిలోని దిగువసీతివారిపల్లె వద్దనున్న చెరువుకు ఆదివారం గండి పడింది. గండిపడడంతో చెరువులోని నీరు వృధాగా పోతోంది. చెరువు కింద వేసిన పంటలు నీట మునిగాయి. చెరువుకింద వరి, టమోటా, ఇతర పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. శీతివారిపల్లెలో 100కుటుంబాలు ఉన్నాయి. ఈ చెరువు కిందనే పంటలు సాగుచేసి జీవనం సాగించేవారు. ఈ చెరువుకు గండిపడడంతో జీవనాధార పంటలు దెబ్బతినడంతో సుమారు రూ.10లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు రైతులు చెబుతున్నారు. ఈ చెరువు కట్టకింద మట్టిని తరలించడంతో గండి పడిందని రైతులు తెలిపారు. అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## అంగన్‌వాడీలపై కక్షసాధింపు చర్య తగదు

మాజీ ఎమ్మెల్యే రమేష్

మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



అంగన్‌వాడీలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్య తగదని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు చేపడుతున్న సమ్మెకు మద్దతుగా ఆదివారం మాజీ ఎమ్మెల్యే రమేష్ సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చిరుద్యోగులైన అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉక్కుపాదం తగదన్నారు. న్యాయమైన డిమాండ్ల కోసం వారు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ యువనాయకులు యశ్విరాజ్, దొమ్మలపాటి చాణిక్యతేజ్, దేవరింటి శ్రీనివాసులు, కత్తి లక్ష్మన్న, మేకల రెడ్డిశేఖర్, రఘునాథ్, మధుసూదనరెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**అంగన్‌వాడిలకు యూటిఎఫ్ మద్దతు :**

అంగన్‌వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మెకు యూటిఎఫ్ సీనియర్ నాయకులు రవిప్రకాష్ ఆధ్వర్యంలో సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్‌నాయుడు, వెంకటరమణ, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘంచే భారీ బైక్ ర్యాలీ

మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :



శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా పట్టణంలో బలజ సంఘం నాయకులు చేపట్టిన భారీ బైక్‌ర్యాలీ పలువురిని ఆకట్టుకొంది. కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆధ్వర్యంలో చిప్పిలి నుంచి నక్కలదిన్నె, బెంగుళూరురోడ్డు, బెంగుళూరు బస్టాండు, అవెన్యూరోడ్డు, చిత్తూరుబస్టాండుల మీదుగా పుంగనూరురోడ్డులోని వైజంక్షన్ శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహం వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.రోడ్డు పొడవునా బాణసంచా పేల్చుతూ జై బలిజ, జైజై బలిజ అంటూ నినాదాలు చేశారు. సుమారు 200మోటార్ సైకిళ్ళలో యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శ్రీక్రిష్ణవిగ్రహం వద్ద బాణసంచాపేల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పలువురు బలిజసంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరంకు విశేష స్పందన



మదనపల్లెక్రైం, డిసెంబర్ 17 ప్రభాతవార్త:

బెంగుళూరుకు చెందిన సప్తగిరి ఆసుపత్రి వారి సౌజ న్యంతో స్థానిక స్వచ్ఛంద సే వాసంస్థ వేల్‌విషర్స్ ఆధ్వర్యం లో ఆదివారం కదిరి రోడ్డులో ని రాయలసీమ చిల్డ్రన్స్ అకా డమి ఆవరణంలో నిర్వహించి న ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకున్నారని గిరీష్ నల్లగుట్ల అన్నారు. గుండెన్యూరో, కిడ్నిలో రాళ్ళు, క్యాన్సర్, అరోథపెటిక్ తదితర వ్యాధులకు సంబంధించిన డాక్టర్ల పలు రకాలైన టెస్టులను నిర్వహించారు. ఇందులో 120మంది వ్యాధిగ్రస్తులు పాల్గొని డాక్టర్ల సేవలను సద్వినియోగం పరుచుకొన్నారు. సదరు వ్యాధిగ్రస్తులకు ఉచిత పరీక్ష చేయించడంతో పాటూ మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఇక్కడ సమస్యలు ఉన్న వ్యాధిగ్రస్తులను బెంగుళూరు ఆసుపత్రికి రెఫర్ చేశామన్నారు. ఈ శిబిరంలో వెల్‌విషర్స్ సంస్థ స్వచ్ఛంద సేవకులు సురేంద్ర, అరుణ్‌కుమార్, జ్ఞానేంద్ర, హరి, అలీ, గోపి, రజియా, కుసుమ, లక్ష్మీపతి, తయాఊబ్, మహేష్, గిరీష, నరేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరి రైల్వేస్టేషన్ ఎస్‌సీసీ మెంబరుగా గణేష్

కలికిరి, డిసెంబరు 17, ప్రభాతవార్త:

గుంతకల్లు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని కలికిరి రైల్వేస్టేషన్ ఇన్సిలేషన్ కమిటీ ఎస్‌సీసీ మెంబరుగా కలికిరి మండలం మేడికుర్తి పంచాయతీ సన్యాసి వారిపల్లెకు చెందిన ఆలకుంట గణేష్‌ను బీజేపీ అధిష్టానం నియమించింది. ఆలకుంట గణేష్ బీజేపీలో చురుగ్గా వ్యవహరిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. దీంతో అతని సేవలు గుర్తించిన బీజేపీ అధిష్టానం ఇతన్ని కలికిరి రైల్వే స్టేషన్ కన్సిలేటర్ కమిటీ మెంబరుగా నియమించింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాజంపేట జిల్లా బీజేపీ నాయకులు పులి నరేంద్రకుమార్‌రెడ్డి, పురుషోత్తంకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ పొదుపు రాష్ట్ర దేశాభివద్ధికి తోడ్పాటు

ఏఈ పురుషోత్తం



పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః

విద్యుత్ పొదుపు ఆర్థిక మలుపు, కరెంటు ఆదా చేస్తే రాష్ట్ర దేశ అభివద్ధికి తోడ్పాటు అందించిన వారవుతామని పీలేరు పట్టణ ఏపీఎస్‌పీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజినీర్ పురుషోత్తం అన్నారు. తమ సంస్థ ఈనెల 14 నుంచి 21వ తేదీ వరకు విద్యుత్ పొదుపు వారోత్సవాలు సందర్భంగా ఆర్టీసీ బస్టాండు నుంచి తిరుపతి రోడ్డులోని విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో చిరంజీవి బుర్రకథ నాట్యమండలి వారిచే విద్యుత్ పొదుపు పై గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా ఏఈ పురుషోత్తం మాట్లాడుతూ విద్యుత్‌ను అనవసరంగా ఖర్చు చేయవద్దని, గదుల్లో సహజ సిద్దంగా వెలుతురు ప్రసరించేలా చూసుకోవాలని, అన్ని కిటికీలను తెరచి ఉంచాలని అన్ని కేటగిరీలకు చెందిన వినియోగదారులు విద్యుత్‌ను పొదుపుగా వాడాలని సూచించారు. గదులులో లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఆర్పివేయాలని, ఎల్‌ఈడీ బల్బులు మాత్రమే వాడాలని 5 స్టార్ రేటింగ్ ఉన్న విద్యుత్ పరికరాలను వాడాలని ఫ్రిడ్జ్ డోర్‌ను తెరచి ఉంచరాదన్నారు. విద్యుత్ పొదుపుకోసం ఎల్‌ఈడీ బల్బులు , ట్యూబ్‌లు తప్పనిసరిగా వాడాలి, ఫోకస్ లైట్లు, అధిక విద్యుత్‌ను వినియోగిస్తాయి, కావున తప్పనిసరిగా ఎల్‌ఈడీ బల్బులు మాత్రమే వాడాలి. అన్ని కార్యాలయాల్లో కూడా అవసరానికి తగినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వాడాలన్నారు. అన్ని రకాల మోటార్లుకు తప్పనిసరిగా కెపాసిటర్‌లు వాడినట్లయితే విద్యుత్ పొదుపు చేయవచ్చు. కరెంటు బిల్లులు తగ్గించవచ్చు. అన్ని ప్రదేశాల్లో ఎల్‌ఈడీ బల్బులు మాత్రమే వాడాలి. పైసూచనలన్నింటిని పాటించి విద్యుత్‌ను పొదుపు చేయాలని చెప్పారు. పై కార్యక్రమంలో ఏఈ పురుషోత్తంతో పాటు లైన్‌మెన్, ఇన్స్‌పెక్టర్ రవికుమార్, లైన్‌మెన్ శ్రీరాములు, భాస్కర్, గంగయ్య, మదు, సిబ్బంది కళాకారులు చిరంజీవి, వరప్రసాద్, రమణబాబు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందాక గౌరవంగా బతకడానికే పెన్షన్

పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః



ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగ విరమణ పొందాక సమాజంలో గౌరవంగా బతకడానికే పెన్షన్ అని ముఖ్య అతిధులు తెలిపారు. స్థానిక ప్రియదర్శిని జూనియర్ కళాశాలలో ఆదివారం జాతీయ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు వగళ్ళ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందన వారు గౌరవ ప్రదంగా జీవనం సాగించుకునేందుకు పెన్షన్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందని, దాన్ని కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. పెన్షన్ అనేది బిక్ష కాదని, 40 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉద్యోగులు దేశానికి ప్రజలకు చేసిన సేవలకు ప్రతిఫలంగా వారు సమాజంలో విశ్రాంత జీవనాన్ని గౌరవప్రదంగా గడపడానికి దీన్ని ప్రవేశపెట్టారన్నారు. వయస్సు పైబడే కొద్దీ ఆరోగ్య సమస్యలు కుటుంబ బాధ్యతలు పెరుగుతాయని అందువల్ల వారి డీఏ బకాయిలు సకాలంలో వెంటనే చెల్లించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు, బాసా పీర్, నిత్యానందరెడ్డి, రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామకష్ణారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఉప ఖజానాధికారిణి భరణీకుమార్ మాట్లాడుతూ పెన్షనర్లు తమకు దైవ సమానమని గౌరవంగా బ్రతకడానికి తమ వంతు సహకారం అందిస్తామని వారికి రావాల్సిన బకాయిలు త్వరగా అందేవిధంగా కషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎస్‌ఎండీ షఫీ, పెన్షనర్లు సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రంరాజు, నరసింహారెడ్డి, సీతారామయ్య, రాజశేఖర్‌రెడ్డి, ఆంజినేయులు, రాధాకష్ణ ప్రభుత్వ పెన్షన్ దారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో నల్లారి కుటుంబం సేవలు భేష్

కార్యకర్తలు కష్టాలో ఉంటే కదిలొచ్చే నియోజకవర్గ నిప్పు కణిక నల్లారి

పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః



పీలేరులో గత 30 ఏళ్లుగా తండ్రికి తగ్గ తనయుడుగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అన్న చాటు తమ్ముడిగా ఉమ్మడి రాష్ట్ర సీఎం కిరన్‌కుమార్‌రెడ్డి ఉన్నప్పటికి నియోజకవర్గ పరిధిలో పలు అభివద్ది కార్యక్రమాలకు పెద్ద ఎత్తున శ్రీకారం చుట్టిన నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సేవలు మరువలేనివని తెదేపా రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి రవిచంద్రారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రోడ్లు, భవనాలు, వంతెనలు, పాఠశాలలు,నిర్మించి ప్రజల మనసుల్లో చెరగని ముద్రలా చిరస్థాయిగా నిలిచారన్నారు. దారి వసతిలేని వారు తమ గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లాలంటే మరో మార్గంలేక తెప్పల్లో తిరుగుతుంటే చూసి చలించి యుద్ద ప్రాతిపదికనగా వంతెనలు నిర్మించి వారదిగా నిలిచారన్నారు. నియోజకవర్గంలో ఏకుటుంబానికి కష్టమొచ్చినా నష్టమొచ్చినా నేనున్నానంటూ సమస్యకు పరిష్కారం చూపించి నిరంతరం ప్రజల్లో మమేకమై దారిచూపే దార్శకుడిగా ఉన్నారని ఆయన అన్నారు. చంద్రబాబునాయుడ ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా కార్యక్రమాలకు వెళ్లిన కార్యకర్తలపై కావాలని కక్షతో వైకాపా నాయకులు పీలేరు నియోజకవర్గ పరిధిలో ఉన్న తమ అభిమానులపై అక్రమ కేసులు నమోదు చేస్తే వందల మందికి ముందస్తు బెయిల్ తీసుకొస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నారని అన్నారు. 2024 ఎన్నికల్లో అందరి సంక్షేమం, నియోజకవర్గ అభివద్ధి కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా గ్రామ స్థాయి నుంచి మన ప్రియతమ నాయకుడు కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుకు కషిచేయాలన్నారు.

## జయచంద్రారెడ్డి చేరికతో టిడిపిలో పెరిగిన జోష్

తంబళ్లపల్లె నియోజకవర్గంలో బలపడనున్న టిడిపి

మదనపల్లె(ములకలచెరువు), డిసెంబర్ 17 ప్రభాతవార్త :



ప్రముఖ పారిశ్రామికవేత్త దాసరిపల్లె జయచంద్రారెడ్డి రెండు రోజుల క్రితం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఆయన చేరికతో తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశం క్యాడర్‌లో జోష్ నింపుకొంది. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కానున్నదని పలువురు చెబుతున్నారు. పార్టీలో ఇన్నాళ్ళు నిరుత్సాహంగా ఉన్న వారికి జయచంద్రారెడ్డి చేరడం వల్ల కార్యకర్తలో కాస్త ఉత్సాహం నెలకొంది. అధికార పార్టీ నాయకులను ఎదురించి కార్యక్రమాలు చేసేందుకు వెనుకంజువేస్తున్న వారికి కాస్త బలం చేకూరుందని పలువురు చెప్పుకోవడం జరుగుతోంది. నియోజకవర్గంలోని తంబళ్ళపల్లె, పెద్దమండ్యం, కురబలకోట, మొలకలచెరువు, బి.కొత్తకోట, పిటిఎం మండలాల్లో ఉన్న తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటానని పారిశ్రామికవేత్త అయిన జయచంద్రారెడ్డి టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో చెప్పడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించడం జరిగింది. ఇటీవల చంద్రబాబునాయుడు అంగళ్ళులో నిర్వహించిన సభలో చోటు చేసుకొన్న పరిణామాలు కేసుల వల్ల భయాందోళనలో ఉన్న కార్యకర్తలకు పారిశ్రామికవేత్త చేరడం వల్ల కాస్త అండ ఏర్పడిందని పలువురు చెబుతున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో ఆయన టిడిపిలో చేరడం పట్ల పలువురికి అండగా ఉండడమే కాకుండా పార్టీ కార్యకలాపాలు ఎప్పటికప్పుడు నిర్వహిస్తుంటారని చెప్పడం జరుగుతోంది. నియోజకవర్గంలో మొరుసుకాపుకు చెందిన వారు అధికశాతం ఉండడం వల్ల ఆయనకు అది అందివస్తుందని మొరుసుకాపు నేతలు చెప్పడం జరుగుతోంది. పారిశ్రామికవేత్త మొరుసుకాపుకు చెందిన వారు కావడంతో నియోజకవర్గంలోని మొరుసుకాపులు అందరూ సంఘీభావం చెబుతారన్న విషయం తేటతెల్లమవుతోంది.

## జయచంద్రారెడ్డి టీడీపీలో చేరికతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం

బి.కొత్తకోట, డిసెంబరు 17, ప్రభాతవార్త:

గత నాలుగున్నరేళ్లుగా తంబళ్లపల్లె తెదేపా నాయకులు పార్టీని ముందుకు తీసుకెళ్లే నాయకుడు లేక విసిగిపోయారు. గత రెండు రోజుల క్రితం తంబళ్లపల్లె నియోజకవర్గం మొరుసుకాపురెడ్ల సంఘ నేత ప్రముఖ పారిశ్రామికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి జాతీయ తెదేపా అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సమక్షంలో తెదేపాలో చేరడంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ క్యాడర్‌లో నూతనోత్సాహం వెల్లి విరిసింది. వైకాపా నాయకుల ఆగడాలను అడ్డుకుని తమకు అండగా నిలబడే ప్రజా నాయకుడు జయచంద్రారెడ్డి రూపంలో దొరికారని తెదేపా నాయకులతో పాటు సామాన్య ప్రజలు సైతం ఆనంద డోలికల్లో మునిగిపోతున్నారు. దాసిరిపల్లి జయచంద్రారెడ్డి గత కొంత కాలంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తూ పార్టీలకతీతంగా కుల, మతాలకు అతీతంగా ఎవరికి ఎక్కడ ఏ సమస్య వచ్చినా స్వయంగా తెలుసుకొని వెళ్లి వారి సమస్యలు దగ్గరుండి తీర్చి ఆ కుటుంబాలను ఓదార్చి మీకు పెద్దన్నగా నేనున్నానంటూ దరి చేర్చి ప్రజల ప్రశంసలందుకున్నారు. ఈ కోవలో జయచంద్రారెడ్డి చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు విజయవంతంగా జరుగుతున్న నేపథ్యంలో తెదేపా అధినాయకులు దృష్టి జయచంద్రారెడ్డిపై పడింది. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ముందుకు నడపాలనే తపనతో తన రాజకీయ రంగానికి తెదేపాతో పునాదులు వేసుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు జయచంద్రారెడ్డి తెదేపాలో చేరడంతో తంబళ్లపల్లెకు పూర్వ వైభవం రావడంతో పాటు స్థానిక ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా స్వేచ్ఛా జీవులుగా జీవించడంతో పాటు భవిష్యత్తులో తమతో పాటు తమ బిడ్డల భవిష్యత్తు బంగారు బాట కాగలదని ఆశాభావంతో సాదర స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నారు. తంబళ్లపల్లె ఎనియోజకవర్గంలోని తెదేపా క్యాడర్ మొత్తం జయచంద్రారెడ్డి ఎప్పుడైనా మా మండలానికి వస్తారా అని కళ్లలో కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. తెదేపాతో రాజకీయ పునాదులు వేసుకున్న దాసిరిపల్లి జయచంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి సిద్ధం చేసుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలియజేస్తున్నాయి. ఏదైమైనా జయచంద్రారెడ్డి తెదేపాలో చేరడం శుభ పరిణామమంగా ప్రజలు బాహాటంగా చెప్పుకోవడం విశేషం.

## కొండైనా బండైనా ప్రజలు తలుచుకుంటే పగలాల్సిందే

జైత్రయాత్ర విజయోత్సవ సభను జయప్రదం చేద్దాం

రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పులి సత్యనారాయణరెడ్డి

పీలేరు, డిసెంబరు 17 ప్రభాతవార్తః



కలికిరి కొండైనా, బండైనా ప్రజలు తలచుకుంటే పగలాల్సిందేనని , పీలేరు నియోజకవర్గంలో కిశోర్‌కుమార్‌రెడ్డికి ప్రజలు పట్టంకట్టే సమయం ఆసన్నమైందని తెదేపా రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పులి సత్యనారాయణరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గం అభివద్ధి, యువతకు ఉద్యోగ, అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల కోసం నియోజకవర్గ అభివద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాలు, ప్రజా సమస్యల పరిష్కారం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల కోసం నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజవకర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపు చారిత్రకమన్నారు. నియోజకవర్గంలోని వైసీపీ ప్రభుత్వంలో నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ ఇసుకరవాణా, భూ ఆక్రమణలకు పాల్పడుతూ కల్తీ మద్యంతో కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నాలుగున్నరేళ్లుగా ప్రతిపక్షాలపై దాడులు,కేసులుపై ఉన్న శ్రద్ద ప్రజా సంక్షేమంపై లేదని రాష్ట్రంలో అభివద్ది ప్రజా సంక్షేమం పడకేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు మార్పు తెచ్చే క్రమంలో ఒక స్పష్టతతో ఉన్నారని ఆమార్పుతోనే వైకాపా ప్రభుత్వం సునామీలో కొట్టుకుపోవడం ఖాయమన్నారు. నియోజకవర్గంలో నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రంలో పెనుమార్పు తీసుకొస్తూ సంచలనం సష్టించిన మాజీ మంత్రి యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్ర ఈనెల 20న విశాఖపట్నంలో ముగింపు జైత్రయాత్ర విజయోత్సవ సభకు తెదేపా శ్రేణులు కార్యకర్తలు, మహిళలు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## 20న జగనన్నకు చెబుదాం కార్యక్రమం

కురబలకోట, డిసెంబర్ 17 ప్రభాతవార్త :

ఈనెల 20న కురబలకోట మండలపరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీప్‌కుమార్‌లు వేర్వేరుగా తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ పిఎస్‌గిరీషా ఆద్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు. ప్రజలు పాల్గొని తమసమస్యలను విన్నవించుకోవచ్చునని తెలిపారు.

## అంగన్‌వాడీల సమ్మెకు అంగన్‌వాడీ లబ్ధిదారుల మద్దతు



లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:

తమ సమస్యల పరిష్కారం కోసం వేతనాల పెంపుదల కోసం అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారం 6వ రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్దకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి సేవలు పొందుతున్న లబ్ధిదారులు వచ్చి అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తాము ఎన్నో సేవలు పొందుతున్నామన్నారు. వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఆరు రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని తక్షణం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. తల్లులకు మహిళలకు అంగన్‌వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుక్మిణి, శారద, నాగమని, శిరీష, వెంకట సుబ్బమ్మ, వాణి, సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, రమణమ్మ, రేష్మ, ఆయేషా, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీపీ ఎంపీలకు అవగాహన సదస్సు

సంబేపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:



తిరుపతికి చెందిన ఆసుపత్రికి చెందిన డా.అనంత్‌నాగ్‌చే ఆదివారం కడప రోడ్డులో ఉన్న ఐరిస్ హోటల్ నందు ఆర్‌ఎంపీ పీఎంపీలకు కార్డియాలజీ హార్ట్ ఎటాక్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాయచోటి నియోజకవర్గం అన్ని మండలాల ఆర్‌ఎంపీ, పీఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంకల్ప సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులచే ఎమర్జెన్సీ సమయంలో ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలి, ప్రాణాయామం నుంచి రోగిని ఏ విధంగా కాపాడాలనే అంశాలపై మరియు బ్రెయిన్ స్ట్రోక్ యాక్సిడెంట్ ఫిట్స్ ఆస్తమా నిమోనియా వంటి వాటిపై క్లుప్తంగా వివరించారు. సదస్సుకు జిల్లా గౌరవ అధ్యక్షులు మహల్ రవీంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరశంకర్, ట్రెజరర్ దొరబాబు, జాయింట్ సెక్రటరీ శ్రీధర్‌రెడ్డి, సంబేపల్లె మండల ఆర్‌ఎంపీ యూనియన్ మండల అధ్యక్షులు లక్ష్మీకర నాయుడు, చిన్నమండెం మండల ఆర్‌ఎంపీ యూనియన్ ప్రెసిడెంట్ రామరాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గణేష్‌కుమార్, శ్రీనివాసులు, రంజిత్‌కుమార్, కమాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య శ్రీరామ అక్షతల పంపిణీ

**పోరుమామిళ్ల, డిసెంబరు 17 ప్రభాతవార్త :**

పోరుమామిళ్ల మండలం మలకతువ సమీపంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్యలో శ్రీ రామచంద్రమూర్తి దేవాలయ ప్రతిష్ఠా మహోత్స వ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పోరుమామిళ్ల మండలం మరియు పరిసర గ్రామాలకు మరియు పోరుమామిళ్లకు వచ్చి అయోధ్య శ్రీరామ అక్షితలను అందజేశారు. పోరుమామిళ్ల పరిసరాలలో ఉన్నటువంటి 60 గ్రామాలలో మరియు పోరుమామిళ్ల పట్టణంలోని దాదాపు 40 వీధులు కలిపి దాదాపు 9 వేల కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఒక పాకెట్ శ్రీరామ అక్షింతలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ హిందూ మహిళా విభాగానికి సంబంధించిన మహిళా సభ్యులు పాల్గొని శ్రీరామ జయరామ, జయజయ రామ అంటూ శ్రీరామ విజయ మహా మంత్రాన్ని జపిస్తూ రెండురోజుల పాటు కష్ట పడి మహిళామణులు ప్యాకింగ్ చేశారు. రాముల వారి అక్షితలను స్వీకరించి కార్యక్రమాన్ని అందరూజయప్రదం చేశారు.

# 22 నుంచి 24 వరకు మహా విష్ణు ఆలయంలో ఏకాదశి ఉత్సవాలు

**రామాపురం, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఈనెల 22 శుక్రవారం నుంచి 24వ తేదీ వరకు శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానంలో ఉత్స వాలు ననిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ముక్కోటి పసిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22వ తేదీ ఉదయం గంగా నయనం, గోపూజ, యాగశాల ప్రవేశం, శ్రీ మహాగణపతి పూజ, స్వస్తి అఖండ దీపారాదన, ప్రధాన దేవత కలశస్థాపన ఆరాధన మూల మూర్తులకు అభిషేకాలు, అలంకరణ నేపథ్యం మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు వినియోగం ఉంటాయన్నారు. సాయంత్రం నుంచి ప్రదోష పూజలు, అంకురార్పణ, అగ్నిప్రతిష్ట, మహా సుదర్శన యాగం, నవగ్రహ వస్తా హోమం, మంగళ హారతి తీర్థ ప్రసాదం అందిస్తామన్నారు. 23న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున మూలమూర్తుల ఉత్స వాలకు సుప్రభాత సేవ అభిషేకం, ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు మహావిష్ణు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. 24వ తేదీన శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు కల్యాణోత్స వం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కాకుండా ఇతర పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతారని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

# అనంతపురం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:**



రాయలసీమ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా వెలుగొందుతున్న అనంతపురం గంగమ్మ తల్లి సన్నిధిలో ఆదివారం గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మతల్లికి పొంగళ్లు పెట్టి మొక్కులు తీర్చుకొని చల్లఆ చూడమ్మా అని వేడుకున్నారు. సుదూర ప్రాంతంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి మొక్కులు తీర్చుకునేందుకు రావడంతో జాతర ఆవరణం సందడి నెలకొంది. కొందరు వానాలకు పూజలు చేయించారు. మరికొందరఉ అమ్మవారికి చీరలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పసుపు, కుంకుమ పూజలు చేయించారు. ఆలయ అర్చకులు రెడ్డిశేఖర్ యాదవ్; వేమయ్య, రామచంద్ర యాదవ్‌లు అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో రవీంద్రరాజు, ఛైర్మన్ ఏర్పాట్లను ప్రత్యేకంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభివృద్ధే తెదేపా లక్ష్యం



**జమ్మలమడుగు, డిసెంబరు 17, ప్రభాతవార్త:**

జమ్మలమడుగు నియో జకవర్గ తెదేపా అభ్యర్థి చదిపి రాళ్ల భూపేష్‌రెడ్డి ఆదివారం సాయంత్రం గుర్రప్పకోన, నేలనూతల లింగాపురం గ్రా మాలలో బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన గుర్రప్ప స్వామిని దర్శించుకొని అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లా డుతూ ఈ వైసీపీ పాలనలో బడుగు, బలహీన వర్గాల ప్రజలపైన దాడులు అధిక మయ్యాయన్నారు. ఎప్పుడైనా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడిన పార్టీ వారికి రక్షణ కల్పిస్తూ వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని స్థాపించిన పార్టీ తెదేపా అన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మేనిఫెస్టోను వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రామయ్య, బాల గుర్ర ప్ప, బూతు ఇన్‌చార్జి వెంకటేష్ నాయక్, బాల సుబ్రమణ్యం, మహేంద్ర, గంగా ధర్, నాగరాజు, హరి, రమణయ్య, వెంకటస్వామి నాయక్, బాలయ్య, తానా నాయక్, వెంకటేష్ నాయక్, బాలకృష్ణ నాయక్, సుబ్బన్న నాయక్, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాజారెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జి అంకాల్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు చేయాలి



**చిన్నమండెం, డిసెంబర్ 17(ప్రభాతవార్త):**

అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అంగన్వాడీల రాయచోటి ప్రాజెక్టు అధ్యక్షురాలు సిద్దమ్మ డిమాండ్ చేశారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ఆదివారం అంగన్వాడీ ఆయాలు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన సిద్దమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనాలు రూ.26 వేలు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీని అమలు చేయాలన్నారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ప్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలని, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. సర్వీస్‌లో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా ఇవ్వాలన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని, గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీలు అంజలి, రమణమ్మ, టివి సిద్దమ్మ, ఉమా రాణి, శ్రీదేవి, రెడ్డమ్మ, పెద్ద ఎత్తున కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

# గొప్ప పరిపాలన దక్షుడు శ్రీక్రిష్ణదేవరాయులు

**విగ్రహవిష్కరణలో మంత్రి పెద్దిరెడ్డి**

**మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :**



గొప్ప పరిపాలన దక్షినిగా పేరుమోసిన శ్రీక్రిష్ణదేవరాయులు తన పాలనలో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఆదర్శవంతమైన పాలన అందించారని రాష్ట్ర భూగర్భ గనులశాఖ, అటవీ, విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మదనపల్లె బలిజ సేవా కమిటి ఆధ్వర్యంలో ఆదివారం పుంగనూరు రోడ్డులోని వైజంక్షన్‌లో శ్రీక్రిష్ణదేవరాయుల విగ్రహావిష్కరణ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, అరిణి శ్రీనివాసులు, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, కాపుకార్పోరేషన్ ఛైర్మెన్ అడపా శేషు, కైవరం పీఠం ధర్మకర్త ఎంఎస్.జయరామయ్య ముఖ్య అతిధిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బలిజ సేవాసమితి జేఏసి అధ్యక్షులు వైఎస్.మునిరత్నం ఆధ్వర్యంలో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ శ్రీక్రిష్ణదేవరాయులు గొప్ప చక్రవర్తిగానే కాకుండా మంచి సాహితీవేత్తగా ఖ్యాతి పొందారన్నారు.వైకాపా ప్రభుత్వం బలిజలకు పెద్దపీట వేస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా పట్టణంలో శ్రీక్రిష్ణదేవరాయులు విగ్రహాన్ని ఆవిష్కరించడం పట్టణవాసుల అదృష్టం అన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు విగ్రహావిష్కరణలో మాట్లాడారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వంలో బలిజలకు ఇస్తున్న ప్రాధాన్యత మరి ఏ పార్టీలో దక్కడం లేదన్నారు. బలిజసంఘం ఆధ్వర్యంలో జరిగిన బైక్‌ర్యాలీ పలువురిని ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో బెంగుళూరు వైదేహి ఆసుపత్రి యజమానురాలు డాక్టర్ డిఏ.తేజశ్వని అమరనాథ్, కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, టిటిడి మాజీ బోర్డు డైరెక్టర్ పోకల అశోక్‌కుమార్, గజేంద్ర, ఆంజినేయకుమార్, మహర్షి, కత్తి క్రిష్ణమూర్తి, కత్తిరాజు, గుండాల రామచంద్ర, బోర్‌వెల్ సుధా, ప్రసాద్, ఆకుల క్రిష్ణమూర్తి, బివి.రమణ, చంద్రశేఖర్, భాస్కర్, బోర్‌వెల్ వెంకటేష్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో డిసెంబరు 17న ఒక దుర్దినం

**వేంపల్లె, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**



డిసెంబరు 17వ తేదీ రాష్ట్ర చరిత్రలో ఒక దుర్దినం అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 డిసెంబరు 17న రాష్ట్ర అసెంబ్లీలో 3 రాజధానుల ప్రకటన చేసి ఒక చారిత్రక తప్పిదం చేశారని, దీని ఫలితంగా దేశంలో రాజధాని లేని ఏకైక రాష్ట్రంగా తయారైందని రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందన్నారు. ఇది ఒక పిచ్చి తుగ్లక్ చర్య అన్నారు. ఈ ఒక్క కారణం చాలు రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించడానికి అన్నారు. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని.. అదే అమరావతి ఇదే కాంగ్రెస్ విధానం, నినాదం, దేవతల రాజధాని అమరావతి.. ఆంధ్రుల రాజధాని అమరావతి అని తులసిరెడ్డి అన్నారు.

# ఆర్.కె.వ్యాలీలో థింక్ క్లీన్.. యూజ్ బిన్




**వేంపల్లె, డిసెంబర్ 17, ప్రభాతవార్త :**

ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీలో థింక్‌క్లీన్.. యూజ్ బిన్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జె. దీప్తి, డాక్టర్ ఎ.బిన్ని ఆధ్వర్యంలో దాదాపు 700మంది విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యర్థ చెత్త, చెదారాన్ని తొలగించి డస్ట్ బిన్‌లను ఉపయోగించాలని సూచించారు. అంతేకాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసర ప్రాంతాల్లోని చెత్తా చెదారాన్ని తొలగించాలని కోరారు. అలాగే పచ్చని వాతావరణం ఏర్పాటుకు మొక్కలు నాటి పెంచాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

# దౌర్జన్యమే అజెండాగా పెట్టుకున్న ఎమ్మెల్యే

**టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి**

**ప్రొద్దుటూరు డిసెంబర్ 17, ప్రభాతవార్త:**



నియోజికర్గంలో దౌర్జన్యం అజెండాగా పెట్టుకొని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని టీడీపీ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటివలే స్థానిక ఎస్ఐ ఇసుకమాఫియా దాడి చేస్తే బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే ఖండించలేకపోవడం బాధాకరమన్నారు. ఎస్ఐపై దాడి చేసిన నిందితులను ఇంతవరకు పోలీపులు అదుపులోకి తీసుకోకపోవడం విచారకరమన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులపై నమోదుచేసిన అక్రమ కేసులలో నిందితులను అదుపులోకి తీసుకోకపోవడంలో చూపించే మహిళా ఎస్ఐపై దాడి చేసిన నిందితులపై ఎందుకు చూపడంలేదో అర్థం కావడంలేదన్నారు. విందు పేరుతో మున్సిపల్ కౌన్సిలర్ ఇర్ఫాన్‌బాష నేతలను కూడగట్టాడని పత్రికలు కథనాలు రాస్తే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి వారి అనుచరులు పత్రికా కార్యాలయాలపై నిరసన వ్యక్తం చేస్తూ పత్రికలు దహనం చేయడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ఎప్పటికైన ప్రజాసేవలోనే ప్రజలకు దగ్గర కావాలి తప్ప దౌర్జన్యంతో కాదని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు.

# సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు యల్లలూరి అన్నదానం



**రాజంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త:**

గత కొద్ది రోజులుగా సమస్యల పరిష్కారం కోసం రాజంపేటలో సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు శనివారం రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు యల్లటూరు శ్రీనివాసరాజు వారికి మద్దతు తెలిపి, భోజనం వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపాటి అంగన్వాడీ కార్యకర్తల చిన్న సమస్యను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ ప్రభుత్వ విఫల యత్నానికి అంగన్వాడీ కేంద్రాలు నడిపే మహిళ కార్యకర్తలు కొద్దిరోజులుగా రోడ్డెక్కి బైఠాయించడం, సమ్మె చేయడం సబబుగా లేదన్నారు. వారి కోర్కెలు గొంతెమ్మ కోర్కెలు కాదని, వాటిని పరిష్కరించడంలో ఏమాత్రం సహకరించక పోవడం అనేది సరైనది కాదని, ఆయన ఆరోపించారు. అంగన్వాడీ కార్యకర్తల పట్ల అన్ని విధాల తాను ముందు ఉంటానని,సమ్మెలో పాల్గొనడమే కాకుండా మీ బాధలను పంచుకుంటానని హామీ ఇచ్చారు అదేవిధంగా ఇప్పటికే రెండు దఫాలుగా అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు మద్దతు పలకడం కూడా జరిగిందన్నారు. ఇకమీదట కూడా అంగన్వాడీ కార్యకర్తలు తనను ఏ రకమైన మద్దతు ఇవ్వమన్నా తాను ఇచ్చి మీకు సహకరించేందుకు అన్ని విధాల సహకరిస్తానని తెలియజేశారు.వచ్చే ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# వికసిత్ భారత్ సంకల్పయాత్రను సద్వినియోగం చేసుకోండి

**గాలివీడు, డిసెంబర్ 17(ప్రభాతవార్త):**



వికసిత్ భారత్ సంకల్పయాత్రను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఆదివారం మండలంలోని వెలిగల్లు గ్రామ సచివాలయ ఆవరణంలో సర్పంచ్ నపిషా ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శేఖర్‌నాయక్ గ్రామ ప్రజాప్రతినిధులు, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివక్షకు తావు లేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవాని అభివృద్ధికి దాని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందని, ఒక పథకానికి 100 మంది లబ్దిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ద్వారా గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల యూత్ లీడర్ వెంకట్రామిరెడ్డి, వైకాపా నాయకులు మనోహర్‌రెడ్డి, రమణారెడ్డి, బాబాఫకృద్దీన్, వీరభద్రయ్య, జాకీర్, ఖలీల్, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో భగవద్గీత శ్లోక సంస్థ పోటీలకు అనూహ్య స్పందన



**రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :**

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ దర్మ ప్రచార పరిషత్, అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు ఆదివారం భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆరు ఏడు తరగతుల నుండి ప్రథమ బహుమతి పి. వన్యశ్రీ ద్వితీయ బహుమతి మనస్విని, తృతీయ బహుమతి తరుణిక, 8,9 తరగతుల నుండి ప్రథమ బహుమతి భరద్వాజ్, ద్వితీయ బహుమతి వి.వంశిక, తృతీయ బహుమతి ఎం.మేదా అలాగే సంపూర్ణ భగవద్గీత 700 శ్లోకాలు జూనియర్ విభాగం, ప్రథమ బహుమతి కె తన్వి, ద్వితీయ బహుమతి ఎన్,.మేదా, తృతీయ బహెుమతి వి. వంశిక, సంపూర్ణ భగవద్గీత సీనియర్ విభాగం ప్రథమ బహెుమతి కె.నాగజ్యోతి, ద్వితీయ బహుమతి జి,నికిత, గెలుచుకున్నారు. అలాగే ప్రత్యేక విభాగంలో జ్ఞాన దీపక్, చందన, పుష్పలత, లేఖ్యశ్రీ, హసిని, బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి చిన్మయ మిషన్ సుజనా, కాలేజీ యాజమాన్యం పక్షాన సుధాకర్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసి బహుమతులను ప్రధానం చేశారు.

# అమర్‌నాథ్‌రెడ్డికి కొల్లం ఘన స్వాగతం

**2 వేల మందికి అన్నదానం**

**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 17 ప్రభాతవార్త**



ఉమ్మడి జిల్లాల జడ్‌పి ఛైర్మన్ 21వ తిరుమల పాదయాత్రను పురస్కరించుకుని పుల్లంపేట వైసిపి సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి బృందానికి ఘన స్వాగతం పలికారు. ఆదివారం మండలంలోని శెట్టిగుంట పంచాయతీలోని లక్ష్మీగారి పల్లె పాఠశాలలో వేలాదిమందికి భోజన వసతులను కొల్లం ఏర్పాటు చేశారు. అదేవిధంగా లక్ష్మీగారిపల్లె వద్దకు అమర్ నాథ్‌రెడ్డి వర్గీయులు తిరుమల పాదయాత్ర భక్తులకు ఘనంగా గజమాలలతో స్వాగతం పలుకుతూ ఆయనను ఆహ్వానించారు. పూర్తిస్థాయిలో భక్తిశ్రద్ధలతో వచ్చిన ప్రతి భక్తునికి ఆహారం స్వయంగా భక్తిశ్రద్ధలతో వడ్డించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి నాయకులు జబర్దస్త్ హరి, పఠాన్ మౌలా, పుల్లంపేటకు చెందిన మల్లికార్జునరెడ్డి, వెంకటరమణ, లింగం లక్ష్మీకర, కోడూరుకు చెందిన ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైఎస్ కరిముల్లా, కొప్పల శంకరయ్య, మహేశ్వర్‌రెడ్డి, నాయిని హరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, గోపి, సిద్దయ్య, తదితరులు పాల్గొని అమర్‌నాథ్‌రెడ్డికి ఘనస్వాగతం పలికినవారిలో ఉన్నారు.

# నేడే ముస్లింల ఆత్మీయ సదస్సు

**టిడిపి విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయండి**

**మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి**

**రాయచోటి,డిసెంబర్17, ప్రభాత వార్త :**



రాయచోటి నియోజకవర్గ ముస్లింల ఆత్మీయ సదస్సు మరియు నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఈ నెల 18వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశాన్ని తెలుగుదేశం పార్టీ కుటుంభ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. సమావేశం సుండుపల్లె రోడ్ లోని నారాయణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులు అలాగే నియోజకవర్గంలోని తెలుగుదేశం కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# నేటి నుంచి రాజంపేట పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడలు

**రాజంపేట,డిసెంబర్ 17,ప్రభాతవార్త:**



ఈ నెల 18 నుంచి 20వతేది వరకు మూడు రోజులు పాటు,రాజంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడలు జరుగుతాయని, అన్నమయ్య జిల్లా సమాచారశాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ప్రతి ఏటా జరిగే విధంగానే ఈ ఏడాది క్రీడలు జరుపుతున్నామన్నారు.ఈ క్రీడలో 13, పాలిటెక్నిక్ కళాశాలల నుంచి 335 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ క్రీడాలలో కబాడీ, కోకో,టెన్నిస్,బాడ్మింటన్ వంటి పలురకాల క్రీడలు ఆడడం జరుగుతుందన్నారు. ఈ క్రీడా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభి స్తారని ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అంగన్వాడీలపై జగన్ ప్రభుత్వం ఉక్కుపాదం

**టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌రాజు ధ్వజం**

**రాజంపేట అర్బన్, డిసెంబరు 17 ప్రభాతవార్త**



జగన్ సర్కార్ అంగన్వాడీలపై ఉక్కుపాదం మోపి కర్కషంగా వ్యవహరించడం దారుణమని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్ రాజు ధ్వజమెత్తారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అంగన్వాడీల అభివృద్ధికి ప్రపంచబ్యాంకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీల జీతాలు పెంచిన ఘనత కూడా చంద్రబాబుదేనన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత దగా చేశారని మండిపడ్డారు. మోసానికి గురికావడంతోనే అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాల బాట పట్టారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ఆందోళన చేస్తున్నవారిపై నిరంకుశంగా వ్యవహరించడం జగన్ నియంత్రత్వానికి పరాకాష్ట అన్నారు. తెలంగాణకంటే ఎక్కువ జీతాలు ఇస్తానని చెప్పిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పి మాట తప్పారని విమర్శించారు. అంగన్వాడి కేంద్రాలను ఆధునీకరిస్తామని హామీలు గుప్పించి మరచిపోయారన్నారు. అంగన్వాడీల ఆందోళనకు తెలుగుదేశంపార్టీ సంపూర్ణ మద్ధతు ఉంటుందన్నారు.

## సగర కులాల అభ్యున్నతికి కృషి చేస్తా

బిసి సగర కులాల అభ్యున్నతికి తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంటుందని జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో టిడిపి బిసి సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే బిసిల అభ్యున్నతికి పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి అధికారపార్టీ నాయకులకు జీతాలు చెల్లించేందుకు షెల్టర్‌గా పెట్టుకున్నారని మండిపడ్డారు. బిసిల అభ్యున్నతికి ఎప్పుడూ తెలుగుదేశంపార్టీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో సగర సాధికార ప్రతినిధులు పి.రెడ్డిశివ, పి.నారాయణ, గజ్జల గణేష్, రమణ, సుబ్రమణ్యం, సురేష్, ఆనంద్, పి.వెంకటరమణ, టి.కేశవ, విలేకరుల సమావేశంలో కె.సుబ్రమణ్యంనాయుడు, సతీష్‌రాజు, సుండుపల్లె మాజీ ఎంపిటిసి మోహన్‌బాబునాయుడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# 27 యాక్టు రద్దుకు న్యాయవాదులు పోరాడాలి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయుడు**



**రాజంపేట అర్బన్, డిసెంబరు 17 ప్రభాతవార్త**

జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం ప్రత్యర్థులను అణగదొక్కందుకు పక్కా ప్రణాళిక ప్రకారం అమల్లోకి తెచ్చిన 27 యాక్టును రద్దు చేసేంతవరకు న్యాయవాదులు పోరాడాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి బత్యాల చెంగల్‌రాయులు పిలుపునిచ్చారు. ఆదివారం తన కార్యాలయంలో న్యాయవాదులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 27 యాక్టు పూర్తిగా రాజకీయ లబ్ది కోసం ప్రత్యర్థి పార్టీలను అణగదొక్కేందుకు, దారిలోకి తెచ్చుకునేందుకు, బెదిరించేందుకు కోసమే తెరమీదికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. సమాజానికి ఇది ఏ మాత్రం మంచిది కాదని పేర్కొన్నారు. ప్రధానంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు తమ భూములపై హక్కును కోల్పోయేలా ఈ చట్టం చెబుతోందన్నారు. న్యాయస్థానాల్లో కూడా ఈ చట్టం రద్దు కోసం పోరాడుతామన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుధాకర్, న్యాయవాదులు టి.లక్ష్మీనారాయణ, రైల్వేకోడూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరాజు, కరుణాకర్‌రాజు, నాయక్, మన్నేరు వెంకటసుబ్బయ్య, పలుకూరి రామాంజనేయులు, కెవి రమణ, ఎస్.నాసరుద్దీన్, ఎస్.రామచంద్రరాజు, జి.రామచంద్ర నాయుడు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 50 ఈద్గాలు అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటాం

**జగన్ హయాంలో ముస్లింలకు తీవ్ర అన్యాయం : టిడిపి నేత గంటా నరహరి**



**రాజంపేట అర్బన్, డిసెంబరు 17 ప్రభాతవార్త**

రాజంపేట నియోజకవర్గంలో 50 ఈద్గాలు అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసేందుకు దత్తత తీసుకుంటామని తెలుగుదేశంపార్టీ రాజంపేట నియోజకవర్గ నేత గంటా నరహరి వెల్లడించారు. ఆదివారం రాజంపేట పట్టణం మన్నూరు ఈద్గాలో నియోజకవర్గస్థాయి ముస్లింల ఆత్మీయ సదస్సును గంటా నరహరి నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన్నూరు ఈద్గా అభివృద్ధికి 10 లక్షలు ప్రకటించారు. నియోజకవర్గంలో అధ్వాన్నంగా ఉన్న మిగతా ఈద్గాలను కూడా అభివృద్ధి చేసేందుకు నిధులు అందజేస్తానని పేర్కొన్నారు. జగన్ హయాంలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు హయాంలో రంజాన్‌తోఫా, దుల్హాన్ పథకం, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ ఫలాలు అందేవని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లింలకు కేటాయించిన వక్ఫ్‌బోర్డు స్థలాలను అధికారపార్టీ నేతలు ఆ క్రమించి కోట్లు గడించారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ముస్లింల అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేస్తామన్నారు. రాజంపేట నియోజకవర్గానికి వైసిపి ప్రభుత్వం అన్నివిధాల అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. ఇక్కడ ఉపాది దొరక్క యువత గల్ఫ్‌దేశాలకు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి రెండేళ్లు దాటినా అతీ గతి లేదని పేర్కొన్నారు. తనను ఆదరిస్తే రాజంపేటను అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. సమావేశంలో నియోజకవర్గ టిడిపి నేత పోలి వెంకటసుబ్బారెడ్డి, న్యాయవాది నాగా సుధాకర్‌రెడ్డి, రాజంపేట గ్రామీణ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్యానాయుడు, సిద్దవటం నేత నాగమునిరెడ్డి, మన్నూరు మైనార్టీ నేతలు జిలానిబాషా, మౌలాతో పాటు నియోజకవర్గంలోని పలువురు ముస్లిం నేతలు వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సంబేపల్లె, డిసెంబరు 17, ప్రభాతవార్త:**

భార్యా పిల్లలు, బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి సన్నిధిలో సంతోషంగా అమ్మ వారి మొక్కు తీర్చుకొని తిరిగి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఆంజనేయులు(42) లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సంబేపల్లె మండలంలో చోటు చేసుకుంది. పోలలీసుల వివారల మేరకు చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం ఎగువగడ్డ హరిజనవాడకు చెందిన ఆంజనేయులు కుటుంబ సభ్యులతో ఆదివారం దేవరాయి నల్ల గంగమ్మ ఆలయంలో మొక్కు తీర్చుకునేందుకు వచ్చినట్లు తెలిపారు. సభ్యులందరిని పంపించి తాను ద్విచక్ర వాహనంలో ఇంటికి వెళ్తూ రేగుడిగుంటవారిపల్లె సమీపంలోని గంగిరెడ్డి చెరువు వద్ద జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నట్లు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.